# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 140 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 06 - సెప్టెంబర్ - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## సీఎం చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం..




వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది.

సీఎం చంద్రబాబు ముధరా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు.

చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు.

విజయవాడ, సెప్టెంబర్ 05: వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెను ముప్పు తప్పింది. జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. అసలేం జరిగింది? పూర్తి వివరాలు తెలుసుకుందాం. భారీ వర్షాల కారణంగా మిగతా..2లో

## బంగారం ధర భారీగా దిగి వచ్చింది.

రూ.30 వేలకే తులం బంగారం..

పది గ్రాముల మీద ఏకంగా 7 వేల రూపాయల వరకు తగ్గింది.

బంగారం కొనడం పేదలు, దిగువ మధ్య తరగతి వారికి చాలా కష్టం.



బంగారంతో భారతీయులకు విడదీయరాని అనుబంధం ఉంది. అత్యంత ఖరీదైన లోహంగా మాత్రమే కాక.. మిగతా..2లో

## భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు

భారత్ అభిప్రాయాలను గౌరవిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఉక్రెయిన్ అంశంలో భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నట్లు పుతిన్

రష్యా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ అభిప్రాయాలను వెల్లడించారు. మిగతా..2లో



# పొన్నూరులో నగల షాపులో భారీ చోరీ..

-28లక్షల సొత్తు చోరీ...

-పొన్నూరు లో వరుస చోరీలు..

-నిద్రమత్తులో పొన్నూరు పోలీస్..







దర్జాగా స్కార్పియో కారులో వచ్చి నట్ట నడిరోడ్డు ప్రక్కన నగలు దుకాణంలో సుమారు మిగతా..2లో

## మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి.. మంత్రి ఉత్తమ్ ఆదేశాలు



దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే

తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు.

సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 5: భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి

## రైతులే ఎక్కువగా ఉన్నారనేది బిజేపీ వాదన..

- రైతుల సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది..
- రాజకీయ లబ్ది కోసం రైతులను రెచ్చగొట్టి.. రాజకీయ పబ్బం
- రైతులు ఎక్కువగా ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో నిరసనలు వ్యక్తం
- ఇతర దేశాలను భారతదేశం అన్నపూర్ణగా నిలవాలని దేశ ప్రధాని మోదీ భావించారు..



దేశంలో మూడోసారి అధికారంలోకి బిజేపీ.. రైతుల సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధికి మిగతా..2లో

# మళ్లీ పొంగిన బుడమేరు.. రాకపోకలకు అంతరాయం

- బుడమేరు కాలువ మళ్లీ ఉధృతంగా పొంగి ప్రవహిస్తోంది.
- బుడమేరుకు పై నుంచి వరద ఎక్కువగా వస్తుండటంతో గండ్లను పూడ్చలేకపోతున్నారు.
- దీంతో రాకపోకతలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
- మంత్రి నిమ్మల రామానాయుడు తెల్లవారుజాము దగ్గర నుంచి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.




విజయవాడ: విజయవాడను అతలాకుతలం చేసిన బుడమేరు కాలువ మళ్లీ ఉధృతంగా పొంగి ప్రవహిస్తోంది. దీంతో రాకపోకతలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఆరుగొలను గ్రామం దగ్గర వాహనాలు నిలిచిపోయాయి.

## తెలంగాణలో ఐదురోజులు భారీ వానలే..!



భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని

తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ మిగతా..2లో

# వరదపై బీఆర్ఎస్ బురద రాజకీయాలు...

- బురద రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్
- వరద కష్టాల్లో కూడా కల్వకుంట్ల కుటుంబానికి రాజకీయాలే కనిపిస్తున్నాయని ఎద్దేవా
- రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా విమర్శలు
- వరద బాధితుల కుటుంబాలకు కనీసం సంతాపం కూడా తెలపనంత బిజీగా కేసీఆర్ ఉన్నారా?



హైదరాబాద్: వరదపైన బీఆర్ఎస్ పార్టీ బురద రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపణలు చేశారు. ఈరోజు(గురువారం) హైదరాబాద్?లోని సీఎల్పీ మీడియా హాల్లో ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. .కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ నాయకులకు పనిగా మారిందని మండిపడ్డారు. వరద కష్టాల్లో కూడా కల్వకుంట్ల కుటుంబానికి రాజకీయాలే కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. అనుకోని విపత్తు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా విమర్శలు చేస్తారా? అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.

మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి.. మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

అమెరికాలో కేటీఆర్ ఎంజాయ్.. మిగతా..2లో

## విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి



ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు నిర్వహించారు.

గురువులు అందరికీ గురు పుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు.

సిద్దిపేట జిల్లా: విద్యావ్యవస్థ ఇంకా బలోపేతం కావాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్?రావ అన్నారు. జిల్లా కేంద్రంలోని మిగతా..2లో

# కేసీఆర్, స్మితా సబర్వాల్‌కు కోర్టు సమన్లు





అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది.

గతంలోనే మాజీ సీఎం కేసీఆర్, మరో ఏడుగురికి నోటీసులు పంపింది.

మేడిగడ్డ బ్యారేజీ కుంగడం వల్ల ప్రజా ధనానికి భారీ నష్టం

17న విచారణకు హాజరుకావాలని భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి సమన్లు జారీ మిగతా..2లో

# విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాలి

మొదటి పేజి తరువాయి

టీటీసీ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో హరీష్?రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్?రావు మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురు పుజోత్సవం జరుపుకుంటారని తెలిపారు.

మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి.. మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

ఈ గురువులు అందరికీ గురు పుజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వివరించారు. ఎవరికి దొరకని గౌరవం ఓక ఉపాధ్యాయునికి దొరుకుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు ఎప్పుడు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని చెప్పారు. రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేటను రెండో స్థానంలో ఉపాధ్యాయులు నిలిపారని ప్రశంసించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా త్రిబుల్ ఐటీలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ తెలంగాణలోని పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. 'మన ఊరు – మన బడి' పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు. 'మన ఊరు – మన బడి' పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే ఆపేసిందని ఆరోపణలు చేశారు.రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్?లో ఉన్నామని..వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత కరెంటు లేదని.. స్కవెంజరు?లు లేరని చెప్పారు.? విద్యా వలంటీర్లు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని తీసివేతలు, ఏరివేతలు కోతలు పెడుతున్నారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా నిలయంగా సిద్దిపేటను మార్చుకున్నామని చెప్పారు. ?సిద్దిపేట ప్రజలు అన్ని చదువులు చదవాలని అన్ని కోర్సులు అందుబాటులోకి తెచ్చినట్లు హరీష్?రావు వెల్లడించారు.

# భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు

మొదటి పేజి తరువాయి

మాస్కో: భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం విషయంలో.. భారత్ అభిప్రాయాలను గౌరవిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌తో పాటు మరో రెండు దేశాల మాటలను కూడా ఆలకిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉక్రెయిన్ అంశంలో భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు భారత్ చాలా నిష్టతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రష్యా ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పుతిన్ ఈ అభిప్రాయాలను వెల్లడించారు. వాడివొస్టోక్‌లో జరిగిన ఈస్టర్న్ ఎకానమిక్ ఫోరమ్ సదస్సు అంశాలను పుతిన్ పేర్కొన్నారు. చర్చలతో సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉక్రెయిన్‌కు ఉంటే, దానికి తాము సిద్దంగా ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. అయితే ఇటీవల కొన్ని వారాల క్రితం భారత ప్రధాని మోదీ.. ఉక్రెయిన్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ ఆయన అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కలిశారు. ఈ నేపథ్యంలో పుతిన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. స్నేహితులను, భాగస్వామ్యులను గౌరవిస్తామని, ఉక్రెయిన్‌తో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు చైనా, బ్రెజిల్, ఇండియా ఇస్తున్న సలహాలను స్వీకరిస్తున్నామని, ఈ అంశంపై మిత్రదేశాలతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్‌తో చర్చలు నిర్వహించడంలో భారత్ కీలక పాత్ర పోషించనున్నట్లు రష్యా అధ్యక్ష భవన ప్రతినిధి దిమిత్రి పిస్కోవ్ తెలిపారు. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, పుతిన్‌తో పాటు జెలెన్‌స్కీ, అమెరికన్లతోనూ మోదీ మంచి పరిచయం ఉన్నదని, ప్రపంచ వ్యవహారాల్లో భారత్ తన అవకాశాన్ని వాడుకోవడానికి ఇది సందర్భం అవుతుందని, అమెరికా–ఉక్రెయిన్ దేశాలను శాంతి వైపుగా మళ్లించే సత్తా భారత్‌కు ఉన్నట్లు పిస్కోవ్ వెల్లడించారు. అయితే ఉక్రెయిన్, రష్యా వివాదంలో మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు ప్రధాని మోదీ సిద్దంగా ఉన్నారా లేదా అన్న విషయాన్ని మాత్రం పిస్కోవ్ స్పష్టం చేయలేదు. జెలెన్‌స్కీతో భేటీకి కొన్ని వారాల ముందే పుతిన్‌ను కూడా మోదీ కలిశారు. అయితే ఉక్రెయిన్ అంశంలో శాంతి స్థాపన కోసం మోదీ ప్రయత్నిస్తారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాము శాంతి వైపు ఉంటామని ఇటీవల పర్యటనలో మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.

# తెలంగాణలో ఐదురోజులు భారీ వానలే..!

మొదటి పేజి తరువాయి

వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

# సీఎం చంద్రబాబుకు తప్పిన పెను ప్రమాదం..

మొదటి పేజి తరువాయి




పొంగిన వరదలు ఇంకా విజయవాడను వీడలేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికీ సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ సహాయక కార్యక్రమాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్రబాబు ముధరా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తోంది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. ట్రైన్ వస్తోందని, అక్కడి నుంచి వెళ్దామని చెప్పారు. మరోవైపు విషయాన్ని గమనించిన చంద్రదండు కార్యకర్తలు.. లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ స్లో అయ్యింది. చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరిగ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపోయింది. దీంతో భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి.. మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

మొదటి పేజి తరువాయి



ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శు క్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు.

### జోగి ఎక్కడ? హైదరాబాద్‌లో ఏపీ పోలీసుల వేట..!

రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# బంగారం ధర భారీగా దిగి వచ్చింది.

మొదటి పేజి తరువాయి



లక్ష్మీ దేవి స్వరూపంగా భావిస్తారు. పసిడి ఎంత ఎక్కువ ఉంటే అంత ధనవంతులన్నట్లుగా చూస్తారు. ఇంట్లో ఆడపిల్ల పుడితే.. తను జన్మించినప్పటి నుంచే బంగారం కొనుగోళ్లు మొదలు పెడతారు. వివాహా సమయానికి భారీ ఎత్తున పుత్తడి కొనుగోలు చేస్తారు. ఇక ఈ ఏడాది బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు వరకు మన దేశంలో బంగారం ధర రాకెట్ వేగంతో దూసుకుపోయి.. గరిష్టాలకు చేరింది. అయితే బడ్జెట్ లో ఖరీదైన లోహాల మీద ట్యాక్స్ తగ్గించడంతో.. బంగారం ధర భారీగా దిగి వచ్చింది. పది గ్రాముల మీద ఏకంగా 7 వేల రూపాయల వరకు తగ్గింది. ధర తగ్గడంతో దేశీయల బులియన్ మార్కెట్ లో పసిడి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. పైగా శ్రావణ మాసం రావడంతో.. భారీ ఎత్తున కొనుగోళ్లు సాగాయి. మరి తగ్గిన రేటు.. అలానే ఉందా అంటే.. లేదు గత కొన్ని రోజులుగా గోల్డ్ రేటు పెరుగుతూనే ఉంది. ఇప్పుడు దేశయ బులియన్ మార్కెట్ లో 24 క్యారెట్ గోల్డ్ పది గ్రాములకు 73వేల రూపాయలు దాటి పరుగులు పెడుతోంది. త్వరలోనే ఇది లక్ష రూపాయలకు చేరుతుందని విశ్లేషకులు అంటున్నారు. పైగా, ఇండియా సహా చాలా దేశాల రిజర్వు బ్యాంకులు సైతం బంగారం నిల్వలు పెంచుకునే పనిలో ఉన్నాయి. ప్రస్తుతం దేశీయ బులియన్ మార్కెట్ లో 24 క్యారెట్ల మేలిమి బంగారం పది గ్రాముల రేటు 73 వేలు, 22 క్యారెట్ల బంగారం ధర 68 వేల రూపాయల వరకు ఉంది. అయితే, ఇంత ఖరీదు పెట్టి బంగారం కొనడం పేదలు, దిగువ మధ్య తరగతి వారికి చాలా కష్టం. అందుకే వారి కోసం కేంద్రం సరికొత్త ఆలోచన చేస్తుందట. పేదలు కూడా గోల్డ్ కొనుగోలు చేసేలా.. 30 వేల రూపాయలకే పది గ్రాముల బంగారం కొనుగోలు చేసే అవకాశం కల్పించేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. మరి 30 వేలకే 10 గ్రాముల బంగారం కొనడం సాధ్యామా అంటే.. మరి 30రూపాయలకే తులం బంగారం ఎలా సాధ్యం అంటే.. 9 క్యారెట్ గోల్డ్ తో సాధ్యం అన్నమాట. బంగారానికి ఉన్న డిమాండ్ తో పాటు, పెరుగుతున్న ధరలతో అందరికీ పసిడిని అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో.. కేంద్రం ఈ 9 క్యారెట్ల బంగారం తీసుకొచ్చే ఆలోచనతో ఉందని తెలుస్తోంది. ఈ 9 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములకు 25 వేల నుండి 30వేల మధ్య ఉండే అవకాశం ఉందని గోల్డ్ ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు. బంగారం ఎంత ప్యూరిటీ ఉంది అనేందుకు హాల్ మార్క్, బీఎస్ఐ ముద్రలు బంగారంపై ముద్రిస్తుంటారు. ఇప్పుడు 9 క్యారెట్ల బంగారానికి కూడా నాణ్యత ధ్రువీకరణను కూడా వినియోగించుకునే అవకాశం ఉంది. కేంద్రం తీసుకొచ్చే ఈ 9 క్యారెట్ల బంగారం దిగువ, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్న అభిప్రాయం ఉన్నప్పటికీ, మేలిమి బంగారానికి ఉండే డిమాండ్ ఎప్పుడూ అలాగే ఉంటుంది. మరి కేంద్రం అనుకున్న ప్లాన్ వర్కవుట్ అవుతుందో లేదో చూడాలి

# మళ్లీ పొంగిన బుడమేరు.. రాకపోకలకు అంతరాయం

మొదటి పేజి తరువాయి

హనుమాన్ జంక్షన్ నుంచి గుడివాడ వేళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఆరుగొలను గ్రామాన్ని బుడమేరు వరద చుట్టుముట్టింది. అయితే అంతకుముందు అధికారులు యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చటానికి చర్యలు చేపట్టారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు తెల్లవారుజాము దగ్గర నుంచి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

### వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్..

మళ్లీ బుడమేరకు భారీగా వరద వచ్చే అవకాశం ఉందని తెలియడంతో గండ్లను శరవేగంగా పూడ్చటానికి ప్రయత్నిస్తున్నారు. బుడమేరుకు పై నుంచి వరద ఎక్కువగా వస్తుండటంతో గండ్లను పూడ్చలేకపోతున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు ఎప్పటికప్పుడు బుడమేరు గండ్లు పూడిక పనులను సమీక్షిస్తున్నారు.




మరోవైపు బుడమేరు ముంచెత్తడంతో. 5 నుంచి 8 అడుగుల వరద నీటిలో మునిగిన అజిత్ సింగ్‌నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లో వరదను తొలగించే పనులు వేగంగా జరుగుతుండటంతో 80 శాతం ముంపు నుంచి కాలనీలు బయటపడ్డాయి. వరద నీరు తగ్గిన ప్రాంతాల్లో అధికారులు ఎక్కడికక్కడ విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరిస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో పారిశు ధ్యంపై మంత్రులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేస్తున్నారు. అయితే ఇళ్లలో బురద మేట వేయడంతో దాన్ని శుభ్రం చేసుకునేందుకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు ఏకంగా ఫైర్ ఇంజన్లను రంగంలోకి దించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 48 ఫైర్ ఇంజన్లను తెప్పించారు.వాటిద్వారా వీధుల్లో, ఇళ్లలోకి చేరిన బురద, మురుగును తొలగించే పనులను శరవేగంగా చేపడుతున్నారు.

# పొన్నూరులో నగల షాపులో భారీ చోరీ..

మొదటి పేజి తరువాయి

రూ. 28లక్షల విలువ గల బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసిన ఘటన గురువారం పొన్నూరు పట్టణంలో సంచలనం రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే....గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం తోటమ్మ తల్లి గుడి దగ్గర జి బి సి రోడ్డు ప్రధాన రహదారి ప్రక్కన బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో బంగారం దుకాణం షట్టర్ను గడ్డపారతో పగల కొట్టి నలుగురు దొంగలు రూ .28 లక్షల విలువ గల బంగార ,వెండి ఆభరణాలను దొంగిలించారు. దొంగిలించి అనంతరం కారులో దర్జాగా పారిపోతుండగా మనుషుల అలికిడిని గమనించిన స్థానిక యువకులు కారుని వెంబడించగా ఒక దొంగని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీస్ పోలీసులకు అప్పగించారు. దర్జాగా దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులు షాపులో ఉన్న సీసీ కెమెరాను గమనించకపోవడం గమనార్హ%శీ%. దొంగలు వచ్చి ఆభరణాలు అపహరించుకుపోవడం మొత్తం సీసీ కెమెరాలు రికార్డు అయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి ప్రక్కన ఉన్న నగల దుకాణాల కాంప్లెక్స్ ప్రక్కన నగల దుకాణంలో గత రెండు నెలల క్రితం భారీ చోరీ జరిగి లక్షల సొత్తును దొంగలు అపహరించుకుపోయారు. గత సోమవారం నిడుబ్రోలు పట్టణంలో ఓ గృహంలో దొంగలు ప్రవేశించి 16 సవర్ల బంగారాన్ని అపహరించుకుపోయారు. ఇలా వరుస దొంగతనాలు పొన్నూరు ప్రాంతంలో నిత్యకృత్యమైంది. పట్టణ పోలీసులు రాత్రివేళ గస్తీ నామమాత్రం చేయటంతో దొంగలు అవకాశంగా తీసుకొని చోరీలకు పాల్పడుతున్నారు.



ఇన్ని దొంగతనాలు జరుగుతున్న పొన్నూరు పట్టణంలో రాత్రివేళ గస్తీని పటిష్టం చేయటంలో పొన్నూరు పోలీసులు విఫలమయ్యారు.

వరుస దొంగతనాలకు కారణం పొన్నూరు ప్రాంతంలో రాజస్థాన్, హర్యానా ,ఒరిస్సా కు చెందిన కొందరు కూలీలుగా వచ్చి స్థిరపడి ఉండటమే కారణమని పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వందల సంఖ్యలో ఆయా రాష్ట్రాల వ్యక్తులు పొన్నూరు ప్రాంతంలో సంచరిస్తున్న ఆ దిశగా పోలీసులు నిఘా పెట్టడంలో విఫలమైనట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వరుస దొంగతనాలకు ఇతర రాష్ట్ర వ్యక్తులే కారణమని పోలీసులే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిఘా వ్యవస్థ పటిష్టం చేయటంలో పొన్నూరు ఇంటెలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. చోరీ ఘటనలో పట్టుబడ్డ ఒక దొంగ ను తెనాలి డీఎస్పి ఆధ్వర్యంలో విచారిస్తున్నట్లు సమాచారం..

# వరదపై బీఆర్ఎస్ బురద రాజకీయాలు...

మొదటి పేజి తరువాయి

సహాయక చర్యలపై ప్రభుత్వానికి సలహా, సూచనలు ఇవ్వ కుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో ఎంజాయ్ చేస్తూ? ట్విట్టర్?లో విషం చిమ్ముతున్నారని ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ అడ్రస్ ఇప్పటి వరకు తెలియదు? అని ఆక్షేపించారు. కేసీఆర్ ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. ఫాంహౌస్?లో ఉన్నారా లేక నంది నగర్?లో ఉన్నారా? అని ఆది శ్రీనివాస్ నిలదీశారు. వరద బాధితుల కుటుంబాలకు కనీసం సంతాపం కూడా తెలపనంత బిజీగా కేసీఆర్ ఉన్నారా? అని ప్రశ్నించారు. బాధ్యతాయుత ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడానికి కూడా నోరు రావడం లేదా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్?లో పడుకుని మాజీ మంత్రి హరీష్?రావును జనం పైన దాడికి పంపించారని ఆది శ్రీనివాస్ విమర్శలు చేశారు.

### ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టారు..

ఖమ్మంలో బాధితులను పరామ ర్శించకుండా హరీష్?రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. హరీష్?రావు వైఖరి కారణంగా అక్కడ గందరగోళం చోటు చేసుకుందని చెప్పారు. హరీష్?రావు నోరు తెరిస్తే రాజకీయం తప్ప మరొకటి లేదని ఆక్షేపించారు. గతంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు విదేశీ కుట్ర అని కేసీఆర్ తప్పించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. క్లౌడ్ బరస్ట్ ద్వారా భారీ వర్షాలు కురిపిస్తున్నారంటూ నోటీకొచ్చినట్లు అబద్దాలు చెప్పారని విమర్శించారు. ఇప్పుడు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం అంటూ కొడుకు, అల్లుడుతో కేసీఆర్ విష ప్రచారం చేయిస్తున్నారని ఆది శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. గత పదేళ్లలో చాలాసార్లు వరదలు వచ్చినప్పుడు పరిహారం ఇవ్వకుండా పచ్చి మోసం చేశారని విమర్శలు చేశారు. గతంలో హైదరాబాద్?లో వరదలు వచ్చినప్పుడు ఇంటికి రూ. 10 వేలు పరిహారం ఇస్తామని బాధితులను కేసీఆర్ దగా చేశారని ఆరోపించారు. కేసీఆర్?ను ఫామ్ హౌస్ నుంచి బయటకు తీసుకువచ్చే ధైర్యం బీఆర్ఎస్ నేతలకు ఉందా అని సవాల్ విసిరారు.

ప్రజలపై అంత ప్రేమ ఉంటే మాజీ మంత్రి కేటీఆర్ 18 గంటల్లో అమెరికా నుంచి రావొచ్చు కదా అని ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం సహాయక చర్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారని గుర్తుచేశారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేస్తున్నామని అన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ. 10 వేలు ఇస్తున్నామని గుర్తుచేశారు. ప్రతి ఇంటికి రూ.10 వేల తక్షణ సాయం అందిస్తున్నామని ప్రకటించారు. చనిపోయిన గేదెలు, గొర్రెలు, మేకలకు కూడా సాయం అందజేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

### అందుకే సీఎం చంద్రబాబుపై ప్రశంసలు..

తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన ఈర్షతోనే ఏపీ సీఎం చంద్రబాబు బాగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశంసిస్తున్నారని అన్నారు. కేంద్రం నుంచి తక్షణ సాయం రూ. 20, 000 కోట్లు ఇవ్వాలని అడిగామని.. కానీ కేంద్రమంత్రులు సోది కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులున్నా రాష్ట్రానికి ప్రయోజనం లేకుండా పోయిందని ఆది శ్రీనివాస్ విమర్శించారు.

### కేంద్రం సాయం చేయాలి..

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం విషయంలో పొరపాటు జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే వేముల పట్ల అమర్యాదగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# బిజేపీ చుట్టూ పథకం ప్రకారం కుట్ర

మొదటి పేజి తరువాయి

ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చింది.. వ్యవసాయ విధానాలను అమలు చేసింది.. మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి.. వాటి ప్రాధాన్యతను వివరించే క్రమంలో కొన్ని అదృశ్య శక్తులను వాటిని వ్యతిరేకించాయి.. రాజకీయ లబ్ది కోసం రైతులను రెచ్చగొట్టి.. రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశాయి.. కానీ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వెనక్కితగ్గలేదు.. కార్పొరేట్ శక్తుల కోసమే నల్లచట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని విపక్షాలు అసత్య ప్రచారాలు చేసినా.. మోడీ రైతులను మేలు చేశారని వ్యవసాయ రంగ నిపుణులు చెప్పుకొచ్చారు.. రైతులు ఎక్కువగా ఉన్న పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో నిరసనలు వ్యక్తం అయినా.. వాటి వల్ల లబ్ది పొందిన ఇతర దేశాలను భారతదేశం అన్నపూర్ణగా నిలవాలని దేశ ప్రధాని మోదీ భావించారు.. వ్యవసాయ రంగాన్ని సరళీకృతం చేసేందుకు రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చారు.. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌ల వెలుపల విక్రయించడానికి అనుమతించడం, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ప్రారంభించడం మరియు అవసరమైన వస్తువులపై స్టాక్ హోల్డింగ్ పరిమితులను తొలగించడం వంటివి చట్టాలు లక్ష్యంగా పెట్టుకున్నారు.. ఈ సంస్కరణలు రైతులకు ఎక్కువ మార్కెట్ యాక్సెస్ మరియు ధరల సౌలభ్యానికి ఉపయోగపడ్డాయి.. దళారుల దోపిడీకి రైతులు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రూపొందించింది.. రైతుల్లో లేనిపోని అపోహలను విపక్షాలు సృష్టించాయి.. బీజేపీని రైతు వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ఓ వర్గం మీడియాను సైతం వాడుకున్నాయి.. వ్యవసాయ చట్టాలతో ఎదురుదెబ్బలు తగిలినప్పటికీ, మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది.. ఇటీవల 13,966 కోట్లతో ఏడు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కి 2,817 కోట్లు కేటాయించారు. ఈ పథకాలకు ఇటీవలి ఆమోదం లభించడంతో మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని ఎప్పటి నుంచో ఆరోపిస్తున్న ప్రతిపక్ష పార్టీల గొంతులో ఎలక్కాయ్ పడినట్లు అయింది.. కాంగ్రెస్ హయంలో కంటే బీజేపీ హయాంలోనే రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారని లెక్కలు చెబుతున్నాయి.. హర్యానా వంటి రాష్ట్రాల్లో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడానికి బీజేపీ సంస్కరణలు ఉపయోగపడతాయి అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు..

# కేసీఆర్, స్మితా సబర్వాల్‌కు కోర్టు సమన్లు

మొదటి పేజి తరువాయి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గురువారం సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం వల్ల ప్రజా ధనానికి భారీ నష్టం వాటిల్లిందని భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన కోర్టు గతంలోనే మాజీ సీఎం కేసీఆర్, మరో ఏడుగురికి నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్నవారిలో మాజీ మంత్రి హరీశ్ రావు తరపున లలిత రెడ్డి, సుకన్య, అడ్వకేట్లు మెమో అప్పిరియన్స్ అయ్యారు. మెగా కృష్ణారెడ్డి, రజత్ కుమార్, ఎల్అండ్ టీ ఎండీ సురేశ్ కుమార్ తరపున సుప్రీంకోర్టు అడ్వకేట్ అవదాని, శ్రావణ్ రావు మెమో అప్పిరియన్స్ అయ్యారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్లు హరి రామ్, శ్రీధర్ తరపున వరంగల్ అడ్వకేట్ నరసింహారెడ్డి మెమో అప్పిరియన్స్ అయ్యారు. అయితే, ఈరోజు మాత్రం మాజీ కేసీఆర్, ఐఏఎస్ అధికారణి స్మితా సబర్వాల్ కోర్టుకు హాజరుకాకపోవడంతో అక్టోబర్ 17న విచారణకు హాజరుకావాలని భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి సమన్లు జారీ చేసింది. ఇది ఇలావుండగా, 'కేసీఆర్ కనబడుట లేదు' అంటూ హైదరాబాద్ నగరంలో బుధవారం పలు పోస్టర్లు వెలిశాయి. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో కష్టాలు పడుతుంటే ప్రతిపక్ష నేత కేసీఆర్ పత్తా లేదు అంటూ సదరు పోస్టర్లలో పేర్కొన్నారు. అయితే, ఈ పోస్టర్లు ఎవరు ఏర్పాటు చేశారనేది మాత్రం తెలియరాలేదు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో మృతి చెందగా, వందల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఖమ్మంతోపాటు పలు జిల్లాల్లోనూ భారీ పంట నష్టం జరిగింది. అయినప్పటికీ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ వరద బాధితులను పరామర్శించేందుకు బయటకు రాకపోవడంపై ఇప్పటికే అధికార పక్షం నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ కనబడుట లేదు అంటూ పోస్టర్లు ప్రత్యక్షం కావడం కలకలం రేపుతోంది. కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినప్పటికీ.. హరీశ్ రావుతోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు.

## ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులు లెక్చరర్స్ ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5 ను మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఈ రోజున భారత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంగతి తెలిసి. ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి లెక్చరర్స్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా లెక్చరర్స్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రసంగించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బదిలీపై వెళ్ళినప్పుడు విద్యార్థులు ఆయనకు పూలతో సత్కరించారని తెలిపారు. విద్యార్థి జీవితం తరగతి గదిలోనే ప్రారంభమవుతుందని లెక్చరర్స్ అభిప్రాయపడ్డారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ విశ్వేశ్వర్ జమ్మన్న రాఘవేందర్ సునీల్ కుమార్ రెడ్డి శ్వేతా కురుమూర్తి లలితమ్మ వీణ చైతన్య రాణి బుచ్చన్న లలితమ్మ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఓబిసి. మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పిడుగు కృష్ణ ముదిరాజ్ నియామకం.....



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : భారతీయ జనతా పార్టీ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పిడుగు కృష్ణ ముదిరాజ్ నీ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గాంధమల్ల ఆనంద్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పిడుగు కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ,నేను బిజెపి పార్టీకి చేస్తున్న నా సేవలను గుర్తించి, నన్ను. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గాంధమల్ల ఆనంద్ గౌడ్ కి, అలాగే నా నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి. బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి కి, భారతీయ జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కాంటెస్ట్ కాండేట్, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి - పోషం లకి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంతు గౌడ్ కి, బల్మూరి వనిత - అమరేందర్ రావు కి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసీపేట శివాజీ కి,, రైల్వే బోర్డు నెంబర్ క్యాతం వెంకటరమణ కి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాండ్ల ధర్మపురి కి, బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కిరి రాజు కి, ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా ప్రభారి జక్కుల నరహరి కి, సెన్సార్ బోర్డు నెంబర్ మాతంగి రేణుక కి, మండల అధ్యక్షులకు బిజెపి మాజీ కౌన్సిలర్ లకు, బిజెపి సీనియర్ నాయకులు నాకు సహకరించిన మిత్రులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతు, మన పెద్దపల్లి జిల్లాలో ఓబిసి. కులాల వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తెలుసుకొని వాటిని కేంద్ర



ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి, వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని, అలాగే ప్రభుత్వ పరంగా ఒబిసి కులాల వారికి రావలసినటువంటి అన్ని పథకాలు అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని, ఓబీసీ.లకు. చెందాల్సిన రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని తెలియజేస్తున్నాను అని తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ తెలిపారు.

## గణేష్ ఉత్సవ సమితి 2024 అధ్యక్ష కార్యదర్శుల నియామకం....



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : పారిశ్రామిక ప్రాంతంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవ కమిటీ పేరుతో సామూహిక గణేష్ ఉత్సవాల కార్యక్రమాన్ని వైభవంగా గా హిందూ సమాజానికి జరపడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రతి సంవత్సరం ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా కురుమ సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి జలంధర్ గౌడ్, కోశాధికారిగా వారిపల్లి చక్రపాణి లను విశ్వహిందూ పరిషత్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలో భాగ్యనగర్ తరహాలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కులాలకు, వర్గాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ప్రధాన చౌరస్తాలో ఏకం చేసి, హిందూ సమాజాన్ని ఒకే వేదిక పైకి తీసుకురావడం ప్రతి సంవత్సరం జరుగుతుందని, అందులో భాగంగా హిందూ సమాజం ఈ సంవత్సరం పెద్ద ఎత్తున ఉత్సవాలు శుభకరంగా జరుపుకోవడానికి అన్నివేళల అందుబాటులో ఉంటానని, ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఏదైనా సమస్యలు ఏర్పడిన ముందుండి ఉత్సవాలను నడిపిస్తానని అధ్యక్ష కార్యదర్శులు తెలపడం జరిగింది. హిందూ సమాజమంతా సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు. స్థానిక రామగుండం కార్పొరేషన్ పాలకవర్గం అత్యవసరంగా వీధులలో రోడ్లు, వీధి దీపాలు, చెత్తాచెదారం తొలగించే కార్యక్రమాలు చేయాలని రామగుండం కార్పొరేషన్ లో గణపతి ఉత్సవాలపై కనీసం పాలకవర్గం శ్రద్ధ చూపెట్టడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ, ఎన్టిపిసి సంస్థ , ఆర్ఎఫ్సిఎల్ సంస్థలు ఉత్సవంలో భాగమై సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ ,ఈసంపల్లి వెంకన్న, మ్యాడగోని రవిందర్, నేరేడు కొమ్మ వెంకటస్వామి, పెన్నింటి శ్రీనివాసరెడ్డి, మోడం సురేందర్, ముష్కి సంపత్ యాదవ్, బండ సమ్మన్న ,పొన్నం అంజయ్య ,కొండపర్తి లింగన్న, అడిగొప్పుల రాజు, పైతడి రాజు, మునగాల సంపత్ ,మేడగోని అరవింద్, అనిరుద్, భరత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించడంలో పునాది లాంటివారు ఉపాధ్యాయులు

### చైర్మన్ కొండ గంగయ్య



చొప్పదండి, సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యాయురాలు అందుర్తి లత ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్మాట్లాడుతూ... డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని స్మరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని, ఉపాధ్యాయులు అనేవారు దేశ భవిష్యత్తుకు, అజ్ఞానాన్ని తొలగించడంలోనూ పునాది లాంటి వారని ప్రసంగించడం జరిగింది. విద్యార్థులందరూ ఉపాధ్యాయులందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత,సిరి చందన, కీర్తి ప్రియ,అక్షయ,హైమావతి,సంజన, అనూష, అరుణ ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పెద్దంపేట ప్రభుత్వ,ఉపాధ్యాయులకు ఘన సన్మానం....



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా అంతర్గామ మండలంలోని పెద్దంపేట, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఓ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఆధ్వర్యంలో... సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్గాం మండలం పెద్దంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి టింగు శ్రీలక్ష్మిని, అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శ్రీమతి బి, గిరిజాదేవిని, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్ శాలువ కప్పి, ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఎంతోమంది భావిభారత పౌరులను తరగతి గదిలో తయారు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ,అత్యంత మేధావి వర్గానికి చెందిన వారే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటారు. ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించి, విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దంపేట గ్రామ శాఖ అధ్యక్షులు,మెరుగు కుమార్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తమన వేణి కుమార్ , గోలి ప్రకాష్ ఊరేటి మహేష్ తమ్మినేని మధు ఉప్పుల వెంకటేష్ వేల్పుల కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## సమాజ పురోగతికి ఉపాధ్యాయులదే కీలకపాత్రతిప్పర్తి శ్రీనివాస్



చొప్పదండి, సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మండలంలోని వీణాధారి ఉన్నత పాఠశాలలో ప్రముఖ దార్శనికుడు, విద్యావేత్త, భారత ద్వితీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం రోజున ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ....ఉపాధ్యాయుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు, వారి విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో మరియు సమాజ పురోగతికి తోడ్పడటంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించి అభినందించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణరెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితి, అనూష, తేజ, సువర్ణ, సౌమ్య, లక్ష్మి మాల, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### చొప్పదండి తాశీల్దార్ పి.నవీన్ కుమార్



చొప్పదండి, సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా ఎంతో పవిత్రమైనదని చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని ఆర్నకొండ గ్రామంలోని, అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు , ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చొప్పదండి తాసిల్దార్ పి నవీన్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న, పాఠశాల కరస్పాండెంట్ కనుక రాజు ను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని విధిగా నిర్వర్తిస్తారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు తో పాటు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులను తాసిల్దార్ పి నవీన్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జన్నారం పోలీస్ స్టేషన్ పరిధి సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన సీపీ....

### -ప్రజలందరూ సంయమనం పాటించాలి.....

### -ఎట్టి పరిస్థితుల్లోనూ పుకార్లు, వదంతులు నమ్మవద్దు....

### - పోలీస్ కమీషనర్ ఏం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ జైనూర్ లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో కమీషనరేట్ పరిధిలో ఆదివాసీ గూడాలు కలవు. ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు భాగంగా కవ్వాల్, లోత్రే, దేవుని గూడా, కిష్టా పూర్ గ్రామాలను సందర్శించి ప్రజలు యువత, గ్రామ పెద్దలతో, ఆదివాసీ సంఘాల నాయకులతో మాట్లాడడం జరిగింది. ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కమిషన్ పరిధిలో ఏ పోలీస్ స్టేషన్లో అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలా కాకుండా ధర్నాలు రాస్తారోకోలు కి పాల్పడడం చట్టాన్ని చేతిలోకి తీసుకొని గొడవలకు, అల్లర్లకు పాల్పడడం చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులు నమ్మవద్దని సూచించారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో జైనూర్ ఉందని తెలిపారు. సోషల్ మీడియా నందు వదంతులను వ్యాప్తి చేసే వారిపై, గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు. సిపి వెంట ఆర్ఐ లు సంపత్, వామన మూర్తి, ఎస్ఐ జన్నారం రాజవర్ధన్ ఉన్నారు.





## సమసమాజ స్థాపన ఉపాధ్యాయునితోనే సాధ్యం

### బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు



సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : సమసమాజ స్థాపన ఉపాధ్యాయునికే సాధ్యమని బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓ.వి.పేట మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఈ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. సర్వేపల్లి రాధాక్రిష్ణ జాతి గర్వించదగ్గ మహానుభావుడి అన్నారు. రష్యా - భారత్ దేశాల మధ్య సంబంధాలు మెరుగుకు ఆరోజుల్లో ఆయన చేసిన కృషి అద్భుతమన్నారు. గురువు జ్యోతివంటి వారన్నారు. ఒక్క జ్యోతితో ఎన్నో జ్యోతులను వెలిగించవచ్చునని, అలా వెలిగించిన జ్యోతులే ఈనాడు ప్రపంచాన్ని కాపాడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు ను సత్కరించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల ఉపాధ్యాయ సిబ్బంది ఆయన అభినందించారు. స్థానిక సర్పంచి మెట్ట అమ్మాజమ్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే దేవుళ్ళు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని, తద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ లోపిస్తే చర్యలు తప్పవు..

### -ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరిక..

### -వార్డు సచివాలయం ఆకస్మిక తనిఖీ..



ఆమదాలవలస సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని మోనింగివారి వీధి 1 మరియు 2వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. తనిఖీలో భాగంగా ఉద్యోగుల గైర్హాజరు, రికార్డుల నిర్వహణ లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే తగిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పనివేళలు, సేవల వివరాలు ప్రజలకు తెలిసేలా బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. భోజన విరామ సమయంలోకూడా కార్యాలయంలోనే అందుబాటులో ఉండాలని చెప్పారు. విధులకు హాజరైన తరువాత విధినిర్వహణలో బయటకు వెళ్లి, వచ్చినపుడు వివరాలను విధిగా మూవ్మెంట్ రిజిస్టరులో నమోదు చేయాలని ఆదేశించారు. హాజరు రికార్డులో ఒకరికి బదులు ఇంకొకరు సంతకాలు చేసినట్లు రుజువైతే విధులనుండి తొలగింపుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రజలతో గౌరవంగా మెలగాలని చెప్పారు. ఇకపై నియోజకవర్గంలో ఏ పర్యటన, పరిశీలనకు వచ్చినా సచివాలయాలు తనిఖీ చేస్తానని, ఇకనైనా నిర్లక్ష్యం వీడాలని సూచించారు. తనిఖీలో ఇన్చార్జి కమిషనరు బి.శృజనపాల్గొన్నారు.

## సమాజ సేవలో కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ నంబర్ ఒన్-ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

### సరుబుజ్జిలి మండల వనరుల కేంద్రంలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహావిష్కరణ



ఆమదాలవలస సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :(సరుబుజ్జిలి)సమాజ సేవలో కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ నెంబర్ వన్ గా ఉంటుందని, ఈ అసోసియేషన్ ప్రతినిధులు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అభినందించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సరుబుజ్జిలి మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ హాజరై రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా శ్రీకాకుళం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు సమాజ సామాజిక అవగాహన కార్యక్రమాలు చేస్తూ కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ముఖ్యంగా విద్య,వైద్యం, సామాజిక చైతన్యం వంటి అంశాల్లో నిరంతరం తన సేవలను అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నేడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నూతన విగ్రహాన్ని మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో సామాజిక స్పృహతో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల్లో కళింగాంధ్ర మొదటి స్థానంలో ఉంటుందన్నారు. కళింగాంధ్ర యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తకోట శ్రీహరి మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సనపల రామకృష్ణ, ఉపాధ్యక్షులు చిగురుపల్లి సత్యనారాయణ, సభ్యులు ఎండ రామారావు, నగరపు శ్రీనివాస్ రావు, సిగులుపల్లి వరాహనరసింహులు, జీ ఎల్ నాయుడు, పూజారి ఆనంద్ రావు, మీడియా ఇన్చార్జ్ సీపాన రమేష్ కుమార్, విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డోకి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజంటే రాజే...ఎప్పటికీ రారాజే !

### - దాతృత్వంలో ముందుండే హీరో ప్రభాస్

### - ఎప్పటిలానే ఔదార్యం చాటిన హీరో ప్రభాస్ కు ధన్యవాదాలు

### - ఇరు తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు రెండు కోట్ల రూపాయల సాయం

### - ప్రభాస్ టౌన్ వైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూర్యనారాయణ



శ్రీకాకుళం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా ఆపద వచ్చినా నేనున్నాను అన్న భరోసా ఇస్తూ,ఆర్థిక సాయం అందించడంలో ముందుండే గొప్ప వ్యక్తిత్వం తమ అభిమాన హీరో ఉప్పలపాటి ప్రభాస్ రాజు సొంతం అని ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీ వరదలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలను ఆదుకునేందుకు నిండు మనస్సుతో సహృదయతతో ముందుకు వచ్చారు హీరో ప్రభాస్. ఈ మేరకు ఆయన రెండు కోట్ల రూపాయలను ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికీ అందించేందుకు తన సుముఖత వ్యక్తం చేస్తూ, ఆపద సమయంలో తాను అందించే సాయంతో పాటే ప్రజలంతా మిక్కిలి ధైర్యంతో ఉండాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ టౌన్ వైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూర్యనారాయణ తన ఆనందం వ్యక్తం చేస్తూ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. నిన్నమొన్నటి వయనాడ్ వరదల వేళ (కేరళ వరదల వేళ) కూడా ఆయన మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారని, ఆ రోజు తన వంతుగా రెండు కోట్ల రూపాయలను బాధితులు కోలుకునేందుకు అక్కడి ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందించి గొప్ప ఔదార్యం చాటారని గుర్తు చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో తమ హీరో ప్రభాస్ మరోసారి దాతృత్వం చాటారని, తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా అటు ఖమ్మం ఇటు విజయవాడ తదిరత ప్రాంతాలలో నెలకొన్న తీవ్ర పరిణామాల నేపథ్యంలో ప్రకృతి విలయం సంభవించిన సందర్భంలో నిలువ నీడ లేకుండా పోయిన బాధితులకు అండగా ఉండేందుకు రెండు కోట్ల రూపాయలు విరాళంగా అందించి తన సహృదయత చాటడం గొప్ప విషయం అని, తమకొక స్ఫూర్తి అని అన్నారు. ఇదే సందర్భంలో ప్రభాస్ ను ముమ్మందుకు నడిపించే పెద్దమ్మ శ్యామలా దేవికి,అలానే తమ అభిమాన కథానాయకుడు ప్రభాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## అత్యాచారం చేసిన వారిపై తక్షణమే చర్య తీసుకోవాలి
## నామవరపు విజయలక్ష్మి




ఏటూరునాగారం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఆగస్టు 5 గురువారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు పలుక గంగ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐ టీ డి ఏ ముందు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ లో ఆదివాసీ ఆడబిడ్డపై జరిగిన అత్యాచారానికి నిరసనగా ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమని కి ముఖ్యతిదీ గా జిల్లా బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు నమవరపు విజలక్ష్మి హాజరై మాట్లాడుతూ అత్యాచారానికి పాల్పడిన షేక్ మఖ్దూమ్ను ఎంటేనే అరెస్ట్ చేసి శిక్షించాలని అన్నారు అదే విదంగా ఆమె మెడలో బంగారం చోరీకి పాల్పడ్డాడని వక్రీకరించిన స్థానిక మంత్రి సీతక్క కి గిరిజనుల మీద ఉన్న తీరు అర్ధమౌతుందని మంత్రి కాగానే కాంగ్రెస్ పార్టీ ఒత్తిడికి గురై కి తొత్తుగా మారి గిరిజన సమాజానికి ద్రోహిగా మారారని విమర్శించారు. దోషిని శిక్షించలేని మంత్రి ఉంటే ఎంత లేకుంటే ఎంత అని దోషిని శిక్షించకపోతే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ధ్వజమెత్తారు, కాంగ్రెస్ పార్టీ పాలన విషయంలో అతి తక్కువ సమయంలో విఫలమైందని పేర్కొన్నారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గత ప్రభుత్వం కంటే రేవంత్ సర్కార్ మహిళల భద్రత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. నేరస్తుడు మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో, రేవంత్ సర్కార్ అండదండలు ఉన్నాయి కాబట్టి అత్యాచారం కేసును ఆక్సిడెంట్ గా మార్చే ప్రయత్నం చేయడంలో ఎంతటి దుర్మార్గపు చర్య అని అన్నారు. మైనారిటీల పట్ల సానుభూతి రాజకీయలు చేయడం దుర్మార్గ చర్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కే వెన్నెతో పెట్టిన విద్య అని తెలంగాణ సమాజం అంత గ్రహిస్తున్నారన్నారు. బాధిత మహిళ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్షగ్రెసియ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు లోడే శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు పల్ల. బుచ్చయ్య, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి, గడ్డం సత్యం ఓబీసీ జిల్లా నాయకులు యువ మోర్చా కార్యదర్శి వినుకోళ్ల చక్రవర్తి, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు గాడిచర్ల.రాజశేఖర్,మంగపేట అధ్యక్షుడు పల్నాటి సతీష్, తాడ్వాయి మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ ద్యాగల సలేందర్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్,రాధిక,బాసాని సుగుణ,ప్రేమలత,సుభాష్ గౌడ్, సురేందర్చిన్న, శ్రీను, హరిబాబు, నాగేశ్వర్, అజిత్, శ్రీనివాస్ ప్రశాంత్, కార్తీక్, రాంకి, కుమార్, శివ, సుధాకర్,రాజేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డను అత్యాచారంచేసినందుకు నైతిక బాధ్యత గా రాజీనామా చేయకున్నా మంచిదేకానీ మహిళాగా నైనా స్పందించి ఉంటే బాగుండేది
### డా జాడి రామరాజు నేత



ములుగు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : సెప్టెంబర్ 5 గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి హన్మకొండ ఇంచార్జి మరియు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి గా నైతిక భాధ్యత గా వహించి రాజీనామా చేయకున్నా మంచిదే కానీ తోటి మహిళ గా ఆదివాసీ అడబిడ్డగానైనా స్పందించి ఉంటే బాగుండేదాని బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఇప్పటికైనా ఉన్నంత మైన మంత్రి పదవిలో ఉండి ఒక్క ఆదివాసీ మహిళ అత్యాచారనీకి గురైతే మైనార్టీ ముస్లిం ఓట్ల కోసం అత్యాచారం చేసిన వ్యక్తి ని కాపాడదానికి మంత్రి గా ఆదివాసీ బిడ్డ గా ఒక్క మహిళ గా అక్క గా మహిళ మంత్రి గా తెలంగాణ లో ఉన్న 2 కోట్ల మహిళలను నమ్మించి మోసం చేసిన మహిళ మంత్రి గా చరిత్రలో నిలిచిపోతావని అన్నారు ఇప్పటికైనా ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసి గొండ్ మహిళపై జరిగిన లైంగిక దాడికి పాల్పడి హత్యాచారానికి ప్రయత్నించిన మద్దుమ్ లో వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష విధించే విదంగా మహిళ మంత్రి గా స్పందించాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దళిత బహుజన వర్గాల మహిళకు కానీ రైతులకు ఎవ్వరికి రక్షణ లేకుండా పోయిందని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## ఉత్తమ సేవలు అందించిన 42 మంది ఉపాధ్యాయులకు సన్మానం....
### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ పెద్దపెల్లి ఎమ్మెల్యే...



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పుర స్కరించుకొని, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి



పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని, ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించు కుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది, ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు, జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు. మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు. జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు.

## 7 ,16 వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్





పొన్నూరు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ పరిధిలోని 7 ,16వ వార్డుల్లో గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, డీఈ ఏడుకొండలు సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వర్షం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో కాలనీలో వరద నీరు ను మోటర్ల ద్వారా తరలించే ఏర్పాట్లను పరిశీలించారు. అంటు రోగాలు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బందితోపాటు అర్బన్ వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.వార్డుల్లోని శానిటేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికపై చేయాలని ఆదేశించారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ.



పొన్నూరు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : అల్ప పీడనం ప్రభావంతో నష్టపోయిన డివిసి కాలనీలోని 60 కుటుంబాలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది, కూటమి శ్రేణులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ప్రశాంతి , మున్సిపల్ డి ఈ ఏడుకొండలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఎన్టిపిసి విశ్వభారతి స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్.....
### ఉత్తమ సేవలు అందించిన పలు ఉపాధ్యాయులకు సన్మానం...



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం ఎన్టిపిసి విశ్వభారతి స్కూల్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ.తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించు కుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థ తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది, ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి మహేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి, సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చొప్పదండి ఈనాడు పత్రికా విలేఖరి మహేష్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బేతపూడిలో గిరిజనులకు సాయం




రేపల్లె, సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మండలంలోని బేతపూడి కాలువకట్టపై జీవిస్తున్న నిరుపేద గిరిజనులకు గురువారం తెనాలికి చెందిన ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అంజలి రావూరి బియ్యం,వస్త్రాలు,దుప్పట్లు ను పంపిణీ చేశారు. భారీవర్షాలకు గిరిజనులు పరదాలతో వేసుకున్న తాత్కాలిక నివాసాలు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఆయా కుటుంబాలకు తక్షణ సహాయాన్ని అందజేసినట్లుగా అంజలి తెలిపారు.వరదనీరు వెళ్లిన అనంతరం ప్లాస్టిక్ పరదాలను నివాసం కోసం ఇస్తామన్నారు. ఇలాంటి నిరాశ్రయులకు ప్రభుత్వం శాశ్విత గృహాలను ఏర్పాటుచేయడానికి రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ను స్వయంగా కలిసి విజ్ఞాపన చేస్తామని ఆమె పేర్కొన్నారు.పాస్టర్ యాకోబు,రావూరి సురేష్ బాబు,పాల్గొన్నారు

## అంటూ రోగాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి




రేపల్లె సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : వర్షాల కారణంగా అంటురోగాలు వ్యాపించకుండా ప్రతి ఒక్క అధికారి చొరవ తీసుకోవాలని మండల అధ్యక్షుడు మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్ర మైన నిజాంపట్నంలోని మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశపు హాలు నందు ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మండలంలోని సమస్యలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మండలంలోని సమస్యల గురించి మాట్లాడుతూ ప్రతి సంబంధిత అధికారులు ప్రజల పట్ల, ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి వర్షాల కారణంగా దోమల వలన అంటు రోగాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడ్మిషన్ ఆఫీసర్ రమేష్, ఉప మండల అధ్యక్షుడు తోటకూర సుబ్బారావు, ఉన్నవా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మరియు ఆయా శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు...

## దుగుమరి అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాలు




నార్పల సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని దుగుమరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు 1మరియు 2లో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలను అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, ప్రేమలత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల తల్లులు, గర్భవతుల సమావేశంలో చిన్నారుల పోషణతో పాటు, మానసిక వికాసానికి తోడ్పాటు అందించే సూచనలను అందించారు. కార్యక్రమంలో ఆయాలు లక్ష్మి, అరుణ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## దుగుమరి ఆర్బికే లో ఉలవలు పంపిణీ



నార్పల సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని దుగుమరి ఆర్బికే లో రైతులకు ఉలవలను ఆర్బికే ఇన్చార్జ్ గిరి పంపిణీ చేశారు. 20 క్వింటాళ్ల ఉలవలు ఆర్ బి కే కేంద్రానికి వచ్చాయని, ఇప్పటివరకు 48 మంది రైతులకు ఉలవలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉలవలను 80 శాతం రాయితీతో రైతులకు అంది స్తున్నామని తెలిపారు. ఆర్బికే లో డి ఏ పి అందుబాటులో ఉందని రైతులు వినియోగించుకోవాలని స్థానిక ఆర్బికే ఇన్చార్జ్ గిరి కోరారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి




రేపల్లె సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మన రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆశీస్సులతో శ్రీ భక్త ప్రసన్న ఆంజనేయ స్వామి వారి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఏమి నేని వెంకటరమణారావు ఆధ్వర్యంలో దిండి లో ఉన్న పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా ఏమి నేని వెంకటరమణారావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుంటుందని తెలియజేశారు ప్రతి కుటుంబంలోనూ చిన్నారులను విద్యావంతులుగా చేయాలని అన్నారు. దిండి పంచాయతీలోఉన్న 6 గ్రామాలలో 20 మంచినీళ్లు పంపులు వేయడం జరిగినదన్నారు. ఎవరు నీటికి ఇబ్బంది పడకూడదని మంత్రి గారి ఆదేశాల మేరకు పంపులు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు

## మసీదుకట్ట అంగన్వాడీలో పౌష్టికాహార మాసోత్సవం




నార్పల సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని మసీదు కట్ట 1 అంగన్వాడి కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ సునాలిని హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. చిన్నారుల తల్లులకు ఈసీసీ డే సందర్భంగా చిన్నారుల పోషణ, మానసిక వికాసం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త రామాంజినమ్మ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్...



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : రామగుండంలో 800 మెగావట్ల పవర్ ప్లాంట్ సాధనం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు సహకారం మరువలేనిది అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గురువారం రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ



రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని,




ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించు కుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి, వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది, ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయోధ్య సింగ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె భాష్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



రేపల్లె సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చి దిద్దడంలో ఒక గురువు కృషి వెల కట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5న టీచర్స్ డే జరుపుకుంటాము. ఈ టీచర్స్ డే వేడుకలు భాష్యం పాఠశాలలో అంబరాన్ని అంటాయి. పిల్లలు అందరూ ఉత్సహంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు.ఈ వేడుకలో భాగంగా భాష్యం జోనల్ అధికారి హృదయ్ రాజ్ మాట్లాడుతూ పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. మన తల్లి తండ్రులకంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసు అనడంలో ఎలాంటి సందేహం లేదు.విద్యార్థులను సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన వారు లేరు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యలది ప్రత్యేక పాత్ర. అక్కడి నుంచి పాఠశాలలో మీకు విద్య నేర్పిన ప్రతి గురువు మీ జీవితంలో మీ ఎదుగుదలకు కారకులు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఛాంప్స్ హెచ్ ఎమ్ లక్ష్మీ ప్రసన్న మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఘనంగా నిర్వహించారు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : జమ్మికుంట( ప్రతినిధి) సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి గొప్ప అధ్యాపకులుగా తత్వవేత్తగా రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలు అందించిన ప్రజ్ఞశాలి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకుంటున్న అధ్యాపకులందరికీ హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు శ్రీరాములపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయుడు మంచి విద్యావంతులం తయారు చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ మహిళా ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు




రేపల్లె సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేపల్లె పట్టణంలోని రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగినకార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కరస్పాండెంట్ కు|ర.అవర్ణ పూలమాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా అవర్ణ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు అనటానికి రాధాకృష్ణన్ ఉదాహరణఅన్నారు ఉపాధ్యాయ వృతినుండి రాష్ట్రపతి ధాక ఎదిగిన వ్యక్తి రాధాకృష్ణ అనిచెబుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అది ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యం కాగలదని ఉపాధ్యాయుడు యొక్క గొప్పదనాన్ని గురించి ప్రశంసించారు తదనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు తగిన రీతిలో సత్కరించారు...

## దళిత బందు ను పట్టించుకోని ప్రభుత్వం

### నాయకులు పట్టించుకోని హుజురాబాద్ నియోజకవర్గం



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట మండల లోని ఎంపీర్ గార్డెన్ లో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దళితబంధు రెండవ విడత రాని బాధితుల సమావేశం నిర్వహించిడం జరిగింది ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత నిధులపై ఏలాంటి ప్రకటన చేయకుండా కాలయాపన చేస్తుంది 10 నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు చేస్తున్న అక్రమ అరెస్టులు చేసి నిర్బందిస్తుంది ఫైర్ లు నమోదు చేసి అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్యేశం హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారుగా 5000 కుటుంబాలకు రెండవ నిధులు రావాల్సి ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల చిత్తశుద్ధి లేకుండ వ్యవహరిస్తుంది గతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పైలెట్ ప్రాజెక్టు ని పూర్తి స్థాయిలో మంజూరు చేయడంలో విఫలం అయింది కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దళితులకు రావాల్సిన రెండవ విడత నిదులను పూర్తి స్థాయిలో మంజూరు చేయాలనీ కోరుకుంటున్నాం లేని పక్షంలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి మొదలుకొని రాష్ట్ర వాప్తంగా ఆందోళగా కార్యక్రమలు చేయడానికి దళితులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ కోడెపాక రక్షిత్ ఇనుగాల బిక్షపతి కుమార్ విజయ్ సరిత రీటా అరుణా పాల్గొన్నారు

## ప్రజా సేవకై ఎమ్మెల్యే "భగీరథ ప్రయత్నం"

-ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి ప్రారంభం

-నియోజకవర్గ ప్రజానికానికి,వారికిచ్చిన మాటకు కట్టుబడి ఉంటానన్న ఎమ్మెల్యే సత్యం





కరీంనగర్,సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : రామడుగు మండల కేంద్రంలోని వాగు పై శిథిలావాస్తకు చేరిన బ్రిడ్జి వళ్ళ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా నూతన బబ్రిడ్జి ని ప్రారంభించడానికి,భూ నిర్వాసితులను మెప్పించి బ్రిడ్జి ని ప్రజారవాణకై అందుబాటులోకి తీసుకురావడానికి చిన్నపాటి "భగీరథ" ప్రయత్నమే చేయాల్సి వచ్చింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.వివరాల్లోకి వెళితే.... రామడుగు వాగు పై ఉన్న పాత బ్రిడ్జి శిథిలావాస్తకు చేరడంతో ప్రక్కనే నూతన బ్రిడ్జి ని కూడా నిర్మించారు.కానీ నూతన బ్రిడ్జి కి సంబందించిన కొందరు భూ నిర్వాసితులు నష్టపరిహారం విషయంలో అభ్యంతరాలు తెలిపుతు నూతన బ్రిడ్జి పై నుండి రాక పోకలను అడ్డుకోవడంతో నూతన బ్రిడ్జి ప్రజా రవాణాకు అందుబాటులోకి రాకుండా ఏడేళ్లుగా అందని ద్రాక్ష గానే ఉండిపోయింది.ఈ వర్షాకాల సీజన్లో కురిసిన వర్షాల వల్ల ప్రయానానికి ఇబ్బందిగా మారిన పాత బ్రిడ్జి పై ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు కొందరు నాయకులు,పోలీస్ వారు మట్టిని పోయించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది.కానీ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం రోజున పాత బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమయ్యి ప్రజా రవాణాకు ఆటంకం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యం సాయంత్రం సమయంలో హుటా హుటిన ధ్వంసమైనా బ్రిడ్జి స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థులను సమీక్షించారు. ప్రజలను,స్థానికులను అప్రమత్తం చేశారు.అంతేకాకుండా నూతన బ్రిడ్జి ని ప్రారంభించాడానికి గల ఆటంకాలను,పలు విషయాలను పరిశీలించి సోమవారం రోజున ఎమ్మెల్యే సత్యం సీపీ మరియు కలెక్టర్ లను కలిసి సంబంధిత అధికారులను మరియు కొంత మంది పోలీస్ డిపార్ట్మెంట్ వారిని సంఘటన స్థలం వద్దకు రప్పించి కొత్త బ్రిడ్జి నుండి వెళ్లకుండా ఆపుతున్న వారితో మాట్లాడి వాళ్లకి నష్టపరిహారం ఇప్పించే బాధ్యత తనదేనాని సదురు భూ నిర్వాసితులను ఒప్పించి, దగ్గరుండి జేసీబీ లతో నూతన బ్రిడ్జి కి ఇరువైపులా మట్టిని పోయించి,చదును చేయించి సంబంధిత పనులను పూర్తి చేసి గురువారం రోజున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పచ్చ జండా ఊపి నూతన బ్రిడ్జిని ఘనంగా ప్రారంభించారు.నేటి నుండి సుమారు 50 గ్రామాల ప్రజలకు బ్రిడ్జి ద్వారా రాకపోకలు ప్రారంభమయ్యాయనీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత పాలకులు కేవలం ఇద్దరు రైతులకు పరిహారం ఇప్పించలేక బ్రిడ్జి ప్రారంభం నోచుకోలేదని,ఏళ్లతరబడి నాలుగు మండలాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడ్డారని ,ఈ సమస్య మీద గతంలో మేమే అనేకసార్లు పోరాటం చేశామని గుర్తుచేశారు.సమయస్ఫూర్తితో రైతులను ఒప్పించి పెండింగ్ పనులు పూర్తి చేశామని ,నన్ను గెలిపించిన ప్రజల సమక్షంలో బ్రిడ్జి ప్రారంభం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని,గత పాలకులు మాటలతో కాలం గాడిపరని కానీ మేము పనులు చేసి ప్రజల మన్నన పొందుతామన్నారు.కుండపోత వానను లెక్కచేయకుండా బ్రిడ్జి పనిని త్వరితగతిన పూర్తి చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ ప్రకాష్ గౌడ్, రామడుగు ఎస్ఐ సురేందర్, చొప్పదండి ఎస్ఐ జి.అనుష,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,బొమ్మరవేణి తిరుపతి,జివ్వాజి హరీష్,పులి ఆంజనేయులు, పెరుమండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి,పెద్ది రాజేందర్,నిజానపురం చందు,ఎల్లమ్మల కృష్ణ మరియు 6 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



పొన్నూరు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని సూచించారు. అందుకోసమై యూనివర్సిటీలోని అధ్యాపకులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం 6 నెలల పాటు ఇండస్ట్రీలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనని వెల్లడించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఆయన ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శనీయమన్నారు. కొంత మంది విద్యార్థులు చదువులో వెనుకబడినా సరే ఎందరో ప్రపంచ విజేతలుగా నిలిచారని, మేధావులుగా విలసిల్లారని, ఎవరూ చిన్నారులపై చదువు విషయంలో ఒత్తిడి చేయరాదని సూచించారు. విజ్ఞాన్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మస్తిపురం హెడ్మాస్టర్



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవం లో అమరచింత మండలం మస్తిపురం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ప్రధానోపాధ్యాయులు వెంకటన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు లభించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి డీఈవో గోవిందరాజులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన వెంకటన్నకు అవార్డును ప్రధానం చేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వెంకటన్నను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

## పోలవరం టిడిపి ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు



వేలేరుపాడు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం లో గోదావరి వరద బాధితులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మండలం లోని ముంపు గ్రామాలను పర్యటించి వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పి మండల నాయకులతో పర్యటించడం జరిగింది టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పలు గ్రామాలు పర్యటించడం జరిగింది వారి వెంట మేడిపల్లి పంచాయితీ నుంచి సీనియర్ నాయకులు ఛాపార్ల.శ్రీను ,కుంజా.విజయ్ , పద్దం.రమేష్, సరియం.మహేష్, కట్టి లక్ష్మయ్య పాయం.కామయ్య, కుంజా, లక్ష్మయ్య పాయం. వెంకయ్య, పద్దం. నగేష్ సరియం.రామారావు, మీడియం.భీస్మారావు సోయం. జోగారావు, కట్టి.మారయ్య కాకా.రమేష్ , సరియం. వాసు, మడివి. శేకర్, మహేష్ గార్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయంపై రైతులకు ఆసక్తి కలిగించాలి.

### ఎంపీపీ అందే సూర్యావతి.



మొగల్తూరుసెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ :వ్యవసాయంపై రైతులకు ఆసక్తి కలిగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అందే సూర్యావతి కోరారు. గురువారం జరిగిన మొగల్తూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. వ్యవసాయాధికారి రహీమ్ మాట్లాడుతూ సార్వా సాగుకు సంబందించి మండలంలో 478 ఎకరాల్లో వరినాట్లు వేశారని, వ్యవసాయ పనులు ఆలస్యం కావడం, తుఫాన్ల కారణం గా రైతులు సాగుపై అనాసక్తిగా ఉన్నారన్నారు. ఇందుకు ఎంపీపీ స్పందించి మొగల్తూరు మండలంలో వేలాది ఎకరాల్లో సాగు చేసేవారని ప్రస్తుతం వందల ఎకరాల్లోకి సాగు వచ్చిందని ఇందుకు గల కార ణాలు తెలుసుకుని వాటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ మాట్లాడుతూ కాలువలు సకాలంలో వదిలినా కాలువల్లో నిలిచిపోయిన గుర్రపు డెక్క చెత్త, చెదారాలు కారణంగా శివారు ప్రాంతాలకు సాగునీరందడం ఆలస్యమైందన్నారు. సమావేశానికి ముందుగా ఇటీవల మృతి చెందిన పేరుపాలెం నార్త్ 2వ ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి సూరయ్య నాయుడుకు, ముత్యాలపల్లి సర్పంచ్ కొపనాతి పల్లయ్యలకు సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసమావేశంలో జడ్పీటీసీ తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మీ, ఎంపీడివో బాబిరాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సత్కారం.



మొగల్తూరు,సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో పలు పాఠశాలలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని గ్రామస్థులు సత్కరించారు. వారతిప్ప గ్రామంలో ఉపాధ్యా యుడు సిహెచ్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు గుత్తుల ఉమాదేవిని గ్రామస్థులు విద్యాకమిటీ సభ్యులు సత్కరించారు. మొగల్తూరు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యం లో మండల పరిషత్ ఉపాధ్యాయులు మానేపల్లి పద్మజ, కారుమూరి సుజాతను వనితా క్లబ్ అధ్యక్షురాలు గుండు లక్ష్మీ కుమారీ, ఉపాధ్యక్షురాలు సీమకుర్తి అరుణ, అనంతపల్లి మంగామణిలు సత్కరించారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులర్పించి కందుల వేణు వర్ధన్ .



పొన్నూరు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 జయంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడు వలస వెళ్లిన తెలుగు దంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ తాతయ్యంనానమ్మలది నెల్లూరు జిల్లాలో వున్న సర్వేపల్లి గ్రామం కనుక వారి ఇంటి పేరు సర్వేపల్లి గా వచ్చి అదే స్థిరపడిపోయింది సర్వేపల్లి రాధాకృష్ణన్ మహామేధావి తత్వశాస్త్రంలో అఖండ పండితుడు మన ఆంధ్రుడు మన ఆంధ్రులు అందరూ గర్వించదగిన ఆంధ్రుడు భారతీయులందరూ గొప్ప చెప్పుకోదగిన విశిష్ట వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 టీచర్స్ డే జరుపుకుంటారు అదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు కనుక 1911 లో టీచరు గా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేరారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకుడిగా పనిచేశారు మే 14 1962 నుండి మే 13 1967 వరకు భారతదేశ 2వ రాష్ట్రపతి గా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పని చేశారు ఇంతటి మహానీయుని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలి అనీ కందుల వేణు వర్ధన్ కోనియాడారు.

## డి ఎం ఎఫ్ టి మినరల్ పండు ట్రస్ట్ ద్వారా 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు భూమి పూజ....

### -రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్....



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామం లో డి ఎం ఎఫ్ టి మినరల్ ఫండ్ ట్రస్ట్ ద్వారా 25 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాట్లాడుతూ, ఇకమీదట రామగుండం నియోజకవర్గం లో ఏ ఊరిలోనైనా ప్రతి వాడలో కూడా ప్రజలకు, రోడ్డుపై బురద లేకుండా మట్టి అంటకుండా ప్రతి వాడలో కూడా సిసి రోడ్లు నిర్మించడమే మా లక్ష్యం అని అలాగే అంతర్గాం మండలంలో ని గ్రామాలలో ఎక్కడ కూడా ఏ విధమైన సమస్య లేకుండా ఏ గ్రామంలో ఏ సమస్య ఉన్న తక్షణమే వాటిని పరిష్కారం చేస్తానని, త్వరలోనే అంతర్గం మండలాన్ని అందంగా అద్దంలో చూసే విధంగా తీర్చిదిద్దుతానని రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ,మండల ప్రజపరిషత్ అధికరి అలీమ్, సోమన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ కొల్లూరు సత్య- సతీష్ ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, అంతర్గం మండల అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు గుంట బాపు, గుంట లక్ష్మణ్ ,హనుమంతు, ప్రభుత్వ అధికారులు, అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నవాబుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్ర సబ్జెక్ట్ విద్యార్థులకు అందిస్తున్నటువంటి అధ్యాపకులు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుఅందుకున్న

### భౌతిక శాస్త్రం బోధించే అధ్యాపకులునిమ్మ నరేష్..!!



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఐదు సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యను అభ్యసించిన అటువంటి నిమ్మ నరేష్,తండ్రి బక్కన్న గ్రామం కొంపల్లి, మండలము ఆర్మూర్, జిల్లా నిజామాబాద్, 2008లో ఫిజిక్స్ ను విద్యను నేర్చుకొని 2009లో మాస్టర్ ఇన్ ఫిజిక్స్ ప్రిన్స్ పండించర్ సెంట్రల్ యూనివర్సిటీ ఇంటర్నేష నల్పబ్లికేషన్... 4....విద్యను నేర్చుకున్నాడు మొట్టమొదటి ఉద్యోగంలో చేరి నా నరేష్14-9-2012లో మొట్ట మొదటిసారిగా కామారెడ్డి కళాశాలలో విద్యను 5. సంవత్సరాలు విద్యార్థులకు విద్యను బోధించిన ఘనత తర్వాత నవాబుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరు సంవత్సరాలు విద్యను అందించిన నిమ్మ నరేష్ కి అవకాశం వచ్చింది 2012 నుండి 2024 సంవత్సరం వరకు ఎంతోమందికి విద్యను అభ్యసించిన ఘనత నిమ్మ నరేష్ కి దక్కింది. నరేష్ కథ కొన్ని సంవత్సరం నుండి ఎంతమంది విద్యార్థులకు విద్యను అభ్యసించిన శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నరేష్ చేసిన విద్యను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈరోజు ఆయనకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందని నవాబుపేట్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ స్వామి అభినందించారు. ఇలాంటి అధ్యాపకులు మా కళాశాలకు రావడం ఎంతో అదృష్టమని మా విద్యార్థులకు ఎంతమంది వచ్చిన వారు ఇద్దరు బోధించి విద్యార్థులకు ఒక లక్షా నుంచి ఒక లక్ష్యాన్ని చేరేవరకు విద్యను బోధించినట్టయితే విద్యార్థులు ఒక దశకు చేరుకొని వారి అనుకున్న లక్ష్యాలను నెరవేరుస్తారని కళాశాల ప్రిన్సిపల్ సురేష్స్వామి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇలాంటి నిమ్మ నరేష్ కి అందిన రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు ఎలా అందిందో అలాంటి అవార్డులు అందరికీ అందాలంటే విద్యార్థులకు సరైన న్యాయం చేసి విద్యను అభ్యను బోధించి విద్యార్థులను మేధావులుగా అవార్డులు వచ్చే విధంగా వారికి విద్యను బోధించినట్టయితే జిల్లాలోపల కాకుండా రాష్ట్ర అవార్డు అదే విధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించి వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యను బోధించాలని ఆయన అన్నారు. ఈ ఇలాంటి విద్యను బోధించిన నిమ్మ నరేష్ గారికి రాష్ట్రస్థాయి రావడం నవాబుపేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు కాకుండానే రాష్ట్రస్థాయి కళాశాలలకు పేరుగాంచినటువంటి నిమ్మ నరేష్ గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో గురువారం 25 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో సిసి రోడ్డు పనులకు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.రామగుండం నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్లడంలో రాజీ లేకుండా, పని చేస్తా ప్రజలు మనకు ఇచ్చిన ఈ ప్రజా పాలన ను సమర్థవంతంగా ప్రజలకు అందచేయడం కోసమే నిరంతరాయంగా శ్రమించి, ఈ ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరువ చేయడానికి నేను సారథి లాగా ఉంటా ,ఇంకా ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నేరుగా నన్ను సంప్రదించి మీ గ్రామ అభివృద్ధి లో మీరు భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## క్రిష్ణవేణి హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




చొప్పదండి,సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : పట్టణంలోని శ్రీ క్రిష్ణవేణి హైస్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు జ్ఞాపికలతో ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబరాజ్, మేడి శంభయ్య గౌడ్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



టీ నర్సాపురం సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం ఏపుకుంట గ్రామం లో ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ గుల్లపూడి పాలు సుధాకర్ ఆధ్వర్యంలో వేపకుంట యూత్ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఇటీవల జరిగిన వరదలకు విజయవాడ పరిసర ప్రాంత ప్రజలకు అన్ని విధాల హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు, ఈ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు సహాయార్థంగా చేసే సేవా కార్యక్రమాలు వాళ్లకు చేకూరాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు దాదాపు 60 వేల రూపాయల నిత్యవసర సరుకులు పాల ప్యాకెట్లు, రైస్ బ్యాగులు, బిర్యాని ప్యాకెట్లు, నూనె ప్యాకెట్లు ,అన్నీ కూడా ఈ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు సహాయార్థంగా అందిస్తున్నారు, గ్రామంలో ఏ సేవా కార్యక్రమాలు అయినా ముందుండి నడిపించే ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా పలువురికి మార్గదర్శికంగా ఉండాలని కోరుకుంటున్నా టీ. నర్సాపురం మండల ప్రజానీకం ఈ కార్యక్రమంలో ఏపుకుంట ఫౌండేషన్ యూత్ గ్రామస్తులు పాల్గొన్నారు, వివరాలకు 9666635716

## రైతులను ఇబ్బంది పెడుతున్న కెనరా బ్యాంక్ సిబ్బంది..!!

### -రైతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్..!!

### -ఫీల్డ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు..!!




వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల పరిధిలోని నారే గూడెం గ్రామంలో కెనరా బ్యాంక్లో తీసుకున్న రుణాలు రెన్యువల్ కోసం బ్యాంకుకు పోతే రుణాలపై కెనరా బ్యాంకు సిబ్బంది అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. మండల పరిధిలోనిపూలపల్లి ( నారెగుడ ) కెనరా బ్యాంకులో పనిచేసే ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్ రైతుల పట్ల అసభ్యకరంగా అవమానకరంగా మాట్లాడుతున్నారని పలువురు రైతులు పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయడానికి పోతే పది రోజుల నుండి బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారని.... ఎందుకు ఆలస్యమైతుందో అని అడిగితే రైతులపై అసభ్యంగా ప్రవర్తించడం నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ సహకారంలో రుణాలను ఇన్వాల్వ్ చేయకుండా రైతుల పట్ల ఆకారంగా దొరుకు ప్రవర్తిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని రుణాలు సకాలంలో చెల్లించాలని రెన్యువల్ చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమైనా కెనరా బ్యాంకు డిఎం చక్రధర్ రెడ్డిని సంప్రదించగా రైతుల పట్ల దుర్గ ప్రవహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ..



పొన్నూరు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు జనసేన పార్టీ పొన్నూరు కమిటీ ఆధ్వర్యంలో గురువారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని డొక్కా సీతమ్మ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలానే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు షేక్ కరీముల్లా, మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు , సీనియర్ నాయకులు వల్లంశెట్టి శ్రీధర్, పత్తి అశోక్ సెక్రెటరీ ,శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి , కార్యదర్శి హుస్సేన్ బేగ్, కట్టా నాగరాజు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు ఎదురదెబ్బ



ములుగు సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : ఆగస్టు 5 గురువారం ఉదయం కరకగూడెం మండలం రఘునాధపాలెం అటవీ ప్రాంతంలో భారీ ఎన్కౌంటర్... గ్రేహౌండ్స్ బలగాలకు,లచ్చన్న దళానికి మధ్య ఎదురు కాల్పులు... ఎన్కౌంటర్లో లచ్చన్నతో సహా దళ సభ్యులు మొత్తం ఆరుగురు మృతి... ఎదురు కాల్పుల్లో ఒక గ్రేహౌండ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు... ఈ ప్రాంతంలో గత కొంతకాలంగా మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న దళం కార్యకలాపాలు కొనసాగిస్తుంది. చత్తీస్గడ్ నుంచి వలస వచ్చిన మావోయిస్టు పార్టీకి చెందిన లచ్చన్న నాయకత్వంలో సంచరిస్తున్న దళం.

## లక్ష్మీపురంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### – ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ..



ఎటపాక సెప్టెంబర్ 05 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలంలక్ష్మీపురం పంచాయతీ : విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల తో అలరించారు. గురువుల ప్రాధాన్యాన్ని వివరించేలా విద్యార్థులు చేపట్టిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి,విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు



బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ కేరాఫ్ చెన్నై

## భారీ ప్రణాళికలతో ముందుకొచ్చిన గూగుల్కొన్నేళ్లలో భారీ మార్పులుంటాయన్న ప్రభుత్వం ఉపాధి అవకాశాలు పెంచేందుకు అడుగులు



చెన్నై: గూగుల్ పేరు తెలియనివారంటూ ఉండరు. ఐటీలో ఆ సంస్థ తెచ్చిన ఆవిష్కరణలు అన్నీఇన్నీ కావు. స్వయానా తమిళనాడువాసి సుందర్ పిచాయ్ ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీకి సీఈవో. ఇప్పుడు అదే సంస్థ కృత్రిమమేధ (ఏఐ)తో ఆకట్టుకుంటోంది. ప్రపంచమంతా తనవైపు చూసేలా చేస్తోంది. రాష్ట్ర యువతను 'ఏఐ' దిశగా నడిపించేందుకు ప్రత్యేక లక్ష్యాలతో వస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, ఇతర రాష్ట్ర యంత్రాంగం.. గూగుల్ సంస్థతో అత్యంత కీలక ఒప్పందాన్ని శనివారం కుదుర్చుకున్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఈ రంగంలో దూసుకెళ్లేలా చేసేందుకు ప్రభుత్వంతో కలిసి కీలక లక్ష్యాల్ని నిర్ణయించారు. మరికొన్నేళ్లలో గూగుల్ ప్రత్యేక బృందాలు చెన్నైకి వచ్చి ఇక్కడ ప్రత్యేక కేంద్రాల్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు చేయనున్నారు. రానున్న రోజుల్లో చెన్నై నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఏఐపై శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

### 20 లక్షల మంది యువత లక్ష్యంగా..

నాన్ ముదల్వన్ పథకం కింద 20లక్షల మంది యువతకు కృత్రిమమేధ సాంకేతికతపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చేందుకు పరిశ్రమల శాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా పలురకాల 'ఏఐ' నేపథ్యంగా పనిచేసే గూగుల్తో కలిసి పనిచేసేలా ప్రణాళికలు చేశారు. భవిష్యత్తులో యువతను ఈ రంగంలో ముందుంచేందుకు పెద్దఎత్తునే పథకరచన చేసినట్లుగా వెల్లడిస్తున్నారు. ఏఐలో వీరు కీలక భూమిక పోషించేలా పావులు కదుపుతున్నారు. ప్రత్యేకించి స్టార్టప్లు, రవాణా, ఆరోగ్య.. తదితర రంగాల్లో ఈ మార్పును చూపించనున్నారు. ఏఐ నిపుణులుగా యువతను మార్చాలని సిద్ధమవుతున్నారు. ఏఐ సాంకేతికతలో ఆవిష్కరణలతో పాటు స్వతహాగా యువకులు ఈ రంగంలో ఉపాధి పొందే పరిజ్ఞానాన్ని ఇప్పించేలా గూగుల్ ప్రణాళికలు చేస్తోంది.

### స్టార్టప్లకు అనుకూలంగా..

ఇప్పటికే తమిళనాడుకు చాలా అంకుర సంస్థలు (స్టార్టప్)లు వచ్చాయి. ఇకపై ఏఐ నేపథ్యంలో పనిచేసే స్టార్టప్లు తేవాలనేది ముఖ్య లక్ష్యంగా ఉంది. ఇందుకు అవసరమైన అనువైన వాతావరణాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను గూగుల్ తీసుకుంటోంది. ఇందులోభాగంగా ఈ రంగంలోని గూగుల్ నిపుణులతో పాటు పారిశ్రామిక దిగ్గజాలను భాగస్తులను చేసేలా ప్రభుత్వం దగ్గర ప్రణాళికలున్నాయి.

### సమస్యలపై సరికొత్త ఆవిష్కరణలు

స్థానిక సమస్యల పరిష్కారానికి 'ఏఐ' ఎలా ఉపయోగపడుతుందనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అజెండాల్లో ఒకటి. ఈ కోణంలో ప్రత్యేక శిక్షణలు ఇవ్వడంతోపాటు యువతకు ప్రత్యేక పోటీలు నిర్వహించేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా కృత్రిమమేధ ఆవిష్కరణలను పెంచడం, క్లిష్ట సమస్యలకు పరిష్కారాల్ని ఇప్పించడం లక్ష్యాల్లో భాగంగా ఉంది. వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడుల ద్వారా అర్హులైన స్టార్టప్లకు క్లౌడ్ క్రెడిట్, సాంకేతిక శిక్షణ, వ్యాపార వాణిజ్య సహకారం, వాటి పురోగతికి బాటలు వేయడంలాంటి కార్యక్రమాల్లో గూగుల్ ప్రత్యేకంగా పాలుపంచుకోనుంది.

### చిన్న పరిశ్రమలకు చేయూత

చిన్న, మధ్య తరహా పరిశ్రమలను సైతం ఏఐ రంగంలోకి తీసుకొస్తున్నారు. గూగుల్తో పాటు గూగుల్ క్లౌడ్ విభాగం సైతం శిక్షణలకు ముందుకొస్తోంది. వీటి సామర్థ్యాల్ని పెంపొందించంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వీరిని సహకరించడం ద్వారా గూగుల్ క్లౌడ్ సాంకేతికత ద్వారా వాటికి సాయం అందించనున్నారు.

### నగరంలో ప్రయోగశాల

తమిళనాడులో 'ఏఐ' ల్యాబొరేటరీని తీర్చిదిద్దడంతో పాటు ఏఐ సాంకేతికతపై పెద్దఎత్తున శిక్షణలు ఇచ్చేందుకు ఏఐ ల్యాబ్ను తీసుకురావాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. చెన్నై నగరంలో దీన్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి పేపల్ సంస్థ నుంచి కృత్రిమమేధ, యాంత్రిక విద్య మిళితంగా చెన్నైలో అభివృద్ధి కేంద్రాల్ని విస్తరించేందుకు అడుగులు పడ్డాయి. ఈ కేంద్రం ద్వారా నేరుగా 2500మందికి ఉద్యోగాలు రానున్నాయి. మదురైలో మెటీరియల్స్, ఇన్ఫినిక్స్ సంస్థల ద్వారా ఏఐ సాంకేతికత అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు రంగం సిద్ధమైంది.

### గ్రామీణులకూ అవకాశం

### టి.ఆర్.బి.రాజా, పరిశ్రమలశాఖ మంత్రి

చిన్న మధ్యతరహా పరిశ్రమలను సైతం ఏఐ సాంకేతికతకు అనుసంధానం చేసేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి అవకాశాలు, వాణిజ్య ఫలాలు పొందవచ్చని మేం ఆశిస్తున్నాం. త్వరలో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకి రాష్ట్రం చేరువ కాబోతోంది.

## గాజాలో ఆరుగురు బందీల మరణాలను ఇజ్రాయెల్ ధవీకరించింది



గాజా: అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్న ఆరుగురు బందీల మతదేహాలను దక్షిణ గాజాలోని రాఫా ప్రాంతంలోని ఒక సొరంగంలో కనుగొన్నట్టు ఇజ్రాయెల్ మిలటరీ ఆదివారం తెలిపింది. బాధితులందరి పేర్లను వెల్లడించారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకారం, హెర్ష్ గోల్డ్ బెర్గ్-పోలిన్, వయసు 23, ఈడెన్ యెరుషాల్మి, 24, ఓరి డానినో, 25, అలెక్స్ లుబ్నోవ్, 32, కార్మెల్ గాట్, 40, అల్మోగ్ సారూసి, 25 సైన్యం వారిని కనుగొనటానికి కొంచం ముందు హమాస్ చేత చంపబడ్డారు. అలెక్స్ లుబ్నోవ్ (రష్యన్ మీడియాలో అలెగ్జాండర్ లోబనోవ్) ద్వంద్వ రష్యన్-ఇజ్రాయెల్ పౌరుడు. బందీల బంధువుల ఫోరమ్ ప్రకారం, బంధీల బంధువులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ, అతను అష్కెలోన్లో నివసించాడు, వివాహం చేసుకున్నాడు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతను బార్ మేనేజర్గా పనిచేస్తున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్ నుంచి కిడ్నాప్ చేశారు. ఈ మృత దేహాల రికవరీ వార్తలు హాస్టేజ్ ఫ్యామిలీస్ ఫోరం నుంచి 'భారీ ప్రదర్శన' కోసం పిలుపునిచ్చాయి. హమాస్తో చర్చించి బంధీలను విడుదల చేయటంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం విఫలమైందని ఈ ఫోరం విమర్శించింది. ఇది చాలా నెలలు చర్చలలో ఉంది. ఇది 'దేశాన్ని పూర్తిగా నిలిపివేసి, బందీలను విడుదల చేసే ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని' డిమాండ్ చేసింది. పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ పది నెలల క్రితం దక్షిణ ఇజ్రాయెల్లోకి ఆశ్చర్యకరమైన చొరబాటును నిర్వహించినప్పుడు గాజాలో ఇజ్రాయెల్, హమాస్ల మధ్య శత్రుత్వాలు పెరిగిపోయాయి. దాదాపు 1,100 మంది మరణించారు. 200 మందికి పైగా హమాస్కు బందీలు అయ్యారు. కొందరు ఖైదీల మార్పిడి ద్వారా విడుదల చేయబడ్డారు లేదా ఇజ్రాయెల్ సైన్యంచే రక్షించబడ్డారు. ఇజ్రాయెల్ భారీ సైనిక ప్రతిస్పందనలో దాదాపు 40,700 మంది ప్రాణాలు కోల్పోగా, 94,060 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు. ఒక సంధిని చేయడానికి, ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయడానికి ఖతార్, అమెరికా, ఈజిప్ట్ నుంచి మధ్యవర్తిత్వంతో చర్చలు నెలల తరబడి జరిగాయి. గత నెలలో, బంధీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందం కోసం పునరుద్ధరించిన అమెరికా ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. దీనికి కారణం నెతన్యాహు చర్చలను దెబ్బతీయటమేనని హమాస్ ప్రకటించింది. నేతన్యాహుకు మద్దతు ఇచ్చినందుకు హమాస్ అమెరికాను నిందించింది. గాజాలో యుద్ధాన్ని ముగించాలన్న హమాస్ డిమాండ్ను ఒప్పందానికి ఒక షరతుగా అంగీకరించలేమని ఇజ్రాయెల్ పేర్కొంది. గత వారం, గాజా కాల్పుల విరమణపై మరో రౌండ్ చర్చల కోసం అమెరికా, ఇజ్రాయెల్ ప్రతినిధులకు ఈజిప్ట్ ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ రాసింది. ఇజ్రాయెల్ ప్రకారం, 7 అక్టోబర్ దాడిలో 251 మంది ఇజ్రాయిలీలు, విదేశీ పౌరులు పట్టుబడ్డారు, 103 మంది ఇప్పటికీ గాజాలో ఉన్నారు.

# కళాపోసన



'ఆ.. మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాలయ్యా! ఉత్తికే తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటది?'- 'ముత్యాలముగ్గు' సినిమాలో కాంట్రాక్టరు పాత్రధారి రావు గోపాలరావు పలికిన అమృతవాక్కులివి. ముళ్లపూడి వెంకటరమణ కలం నుంచి తూటాల్లా వెలువడిన మాటలివి. తెలుగునాట అమిత జనాదరణ పొందిన పది సినిమా డైలాగుల జాబితాను ఎవరైనా రూపొందిస్తే, ఈ డైలాగుకు అందులో తప్పకుండా చోటు దక్కి తీరుతుంది. నిజమే! ఊరకే తిని తొంగున్నట్లయితే, మనిషికీ గొడ్డుకూ ఏమాత్రం తేడా ఉండదు. గొడ్డుకు లేని బుద్ధి మనిషికి ఉంది. మనిషిని ఇతర జంతుతతి నుంచి వేరు చేసేది ఆలోచనా శక్తి మాత్రమే! ఆలోచనకు పదునుపెట్టే సాధనం సృజనాత్మకత. మనిషిలోని సృజనాత్మకతకు ఫలితాలే కళలు. కొందరికి జన్మతః కళాభినివేశం ఉంటుంది. అలాంటివారు సునాయాసంగా కళలను కైవసం చేసుకోగలుగుతారు. ఇంకొందరు అభిరుచితో సాధన చేసి కళల్లో రాణిస్తారు. అభినివేశం, సాధన లేకున్నా, చాలామంది కళలను ఆస్వాదిస్తారు. కలిగిన ఆసాములు కళలను ఆదరిస్తారు. కళలు అరవై నాలుగు అని వాత్స్యాయనుడు చెప్పాడు. వీటిలో చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, నృత్యం, కవిత్వం అనే అయిదు కళలూ లలితకళలుగా గుర్తింపు పొందాయి. లలితకళలు మనుషుల భావోద్వేగాల అభివ్యక్తికి అందమైన సాధనాలు. మనుషులు తమ ఆలోచనలను, ఆనంద విషాదాది భావోద్వేగాలనుబీ తమ కాల్పనిక ఊహాజగత్తులోని విశేషాలను, తమ సృజనాత్మకతను ఇతరులతో పంచుకోవడానికి కళలను ప్రదర్శిస్తారు. పురాతన నాగరికతలు ఊపిరి పోసుకోక మునుపటి నుంచే మనుషులు కళల ద్వారా తమ ఉద్వేగాలను చాటుకోవడం మొదలుపెట్టారు. మాటలాడటం ఇంకా నేర్చుకోని ఆనాటి మానవులు బొమ్మల ద్వారా తమ ఆలోచనలను వెల్లడించేవారు. పాతరాతి యుగం మానవులు రాతిగుహల గోడల మీద చిత్రించిన చిత్రాలే ఇందుకు ఆనవాళ్లు. నాగరికతలు మొదలైన నాటి నుంచి నేటి వరకు కళలకు- ముఖ్యంగా లలితకళలకు జనాదరణ ఉంది. కళలు ఏవైనా సరే, వాటి ప్రయోజనం ఒక్కటే - ఆత్మప్రక్షాళన. 'దైనందిన జీవితంలో మన ఆత్మలపై పేరుకున్న ధూళిని శుభ్రం చేయడమే కళ ప్రయోజనం' అంటాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. కళలు భావోద్వేగాల ప్రసారమాధ్యమాలు మాత్రమే కాదు, ఆత్మప్రక్షాళనకు ఉపకరించే సాధనాలు కూడా! కళలు మనుషుల జీవితాలను సౌందర్యభరితం చేస్తాయి. కళలు విలువలు నేర్పుతాయి. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లతో అలజడికి గురైన మనసుకు సాంత్వన నిస్తాయి. కళలు జీవితాన్ని చైతన్యవంతం చేస్తాయి. ఇంతేకాదు, కళలు సామాజిక అన్యాయాలను ఎత్తి చూపుతాయి. ఆలోచన రేకెత్తిస్తాయి. ఆత్మవిమర్శ దిశగా మనుషులను ప్రేరేపిస్తాయి. కళలు సమాజాన్ని మరింత నాగరికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. సమాజంలోని రకరకాల సంస్కృతులకు చెందిన సమూహాల గుండెచప్పుడును వినిపిస్తాయి. కళలు సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. 'కళ చాలా విశాలమైనది. మనుషుల తెలివి చాలా ఇరుకైనది' అంటాడు ఇంగ్లిష్ కవి అలెగ్జాండర్ పోప్. ప్రపంచం తీరుతెన్నులను చూస్తుంటే, ఆయన మాట నిజమేననిపిస్తుంది. సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనికొచ్చే లక్షణం కళలకు ఎంతో కొంత ఉన్నమాట వాస్తవమే అయినా, ప్రపంచవ్యాప్తంగా కళాకారులు అసంఖ్యాకంగా కళాసృజన కొనసాగిస్తూ వస్తున్నా, ఈ ప్రపంచం మారాల్సిన పద్ధతిలో ఇంకా మారలేదు. మనుషుల కురచ బుద్ధులు కూడా మారలేదు. బహుశా, జనాభాలోని అత్యధికులు కళలను ఒంటబట్టించుకోకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. కళలకు ఆదరణలేని దేశాలు నిరంతరం అలజడులు, అశాంతితో అలమటించే పరిస్థితులను చూస్తూనే ఉన్నాయి. అఫ్గానిస్తాన్లోని తాలిబన్ నాయకులు సంగీత ప్రదర్శనలపై నిషేధాజ్ఞలు విధించారు. అక్కడి పరిస్థితులు మనకు తెలియనివి కావు. చిత్రకళా ప్రదర్శనలపై నానా రకాల ఆంక్షలు ఉన్న ఉత్తర కొరియా పరిస్థితులు కూడా మనకు తెలిసినవే! స్వేచ్ఛ లేనిచోట కళలకు ఊపిరాడదు. ఇక స్వేచ్ఛే ఊపిరిగా బతికే కళాకారుల పరిస్థితి ఆంక్షలున్న చోట ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు.

నియంతృత్వ దేశాల్లో మాత్రమే కాదు, ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకుంటున్న చాలా దేశాల్లోనూ కళాకారులు పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్న పరిస్థితులు లేవు. కళలన్నీ కళాకారుల ఆత్మావిష్కరణలే! అందుకే, 'అన్ని కళలూ కళాకారుల ఆత్మకథలే! ముత్యం ఆల్చిప్ప ఆత్మకథ' అంటాడు ఇటాలియన్ దర్శకుడు ఫెడెరికో ఫెలినీ. ఆంక్షలు లేనిచోట మాత్రమే కళాకారుల ఆత్మావిష్కరణకు అవకాశాలు అపరిమితంగా ఉంటాయి. కాల ప్రవాహంలో ప్రపంచంలోని మిగిలిన మార్పులతో పాటే కళలు కూడా మారుతూ వస్తున్నాయి. కళల్లో ప్రాచీన కళ, ఆధునిక కళ అనేవి కాలానికి సంబంధించిన కొండగుర్తులు మాత్రమే! కళల అస్తిత్వం నిరంతరం. స్వేచ్ఛలేని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల, ఆధునిక జీవనశైలిలోని తీరిక దొరకని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల మనుషులు కళలకు దూరమవుతున్నారు. దొరికే కొద్దిపాటి తీరిక సమయాన్ని టీవీ, స్మార్ట్ఫోన్ వంటివి అందించే యాంత్రిక వినోదంతో సరిపెట్టుకుంటున్నారు. ఫలితంగా మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు. అయితే, కళాస్వాదన, కళా సాధనల వల్ల మనుషుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవల బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. మరందుకే మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాల! లేకపోతే బతుకులు గొడ్డుదేరిపోవూ!

# క్రీడా రాజధానిగా హైదరాబాద్

## కాంటినెంటల్ సాకర్ కప్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్ : రెండు దశాబ్దాల తర్వాత హైదరాబాద్ వేదికగా జరిగిన అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు భాగ్యనగర సాకర్ అభిమానులు పోటెత్తారు. మంగళవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అంతర్జాతీయ ఫుట్‌బాల్ స్టేడియంలో ఆరంభమైన ఇంటర్ కాంటినెంటల్ సాకర్ కప్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ కప్ నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫుట్‌బాల్‌తో పాటు భవిష్యత్‌లో ఇతర క్రీడలకు సంబంధించిన మరిన్ని అంతర్జాతీయ, జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. హైదరాబాద్‌ను దేశ క్రీడా రాజధానిగా తయారు చేస్తామని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం నిర్మాణాత్మకంగా, ప్రణాళికబద్ధంగా పనిచేస్తోందని తెలిపారు.

### గోల్ లేకుండానే..

### 0-0తో డ్రాగా ముగిసిన భారత్-మారిష్‌స పోరు

హైదరాబాద్: ఇంటర్ కాంటినెంటల్ కప్‌లో హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్ జట్టు తొలి మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయింది. మంగళవారం గచ్చిబౌలిలోని జీఎం సీ బాలయోగి స్టేడియంలో పసికూన మారిష్‌సతో జరిగిన తమ తొలి మ్యాచ్‌ను బ్లూ టైగర్స్ 0-0తో డ్రాగా ముగించి, నిరాశపర్చింది. 124వ ర్యాంకర్ భారత్ తమకంటే తక్కువ ర్యాంకర్ మారిష్‌సపై (174) ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. భారత జట్టు బంతిని ఎక్కువ సేపు తమ నియంత్రణలోనే ఉంచుకోవడంతో పాటు గోల్ చేయడానికి అనేక అవకాశలొచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇక, శుక్రవారం జరిగే రెండో మ్యాచ్‌లో సిరియా-మారిషస్, 9వ తేదీన జరిగే ఆఖరిదైన మూడో మ్యాచ్‌లో భారత్-సిరియా తలపడనున్నాయి.

## బంగ్లాదేశ్‌లో చేతిలో పాక్‌కు అవమానకర ఓటమి..



దాయాది దేశం పాకిస్థాన్‌కు దారుణమైన ఓటమి ఎదురైంది. రావల్పిండి వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో ఆ జట్టు ఓడిపోయింది. దీంతో 0-2 తేడాతో ఆతిథ్య పాకిస్థాన్ సిరీస్‌ను కోల్పోయింది. స్వదేశంలో జరిగిన సిరీస్‌లో పాకిస్థాన్ ఇంతదారుణంగా ఓడిపోవడం ఆ జట్టుకు అవమానకరంగా మారింది. ఈ ఓటమిపై ఆ దేశ క్రికెట్ మాజీ దిగ్గజాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ ఈ స్థాయికి దిగజారడం, బాధ కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. స్వదేశంలో జరిగిన చివరి 10 టెస్టు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్‌కు ఇది ఆరవ ఓటమి. ఇక టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను బంగ్లాదేశ్ ఓడించడం ఇదే తొలిసారి. ఈ పరిస్థితిపై పాక్ మాజీ దిగ్గజం జావేద్ మియాందాద్ స్పందిస్తూ.. "పాకిస్థాన్ క్రికెట్ ఈ స్థాయికి దిగజారడం బాధ కలిగిస్తోంది. క్రమశిక్షణతో అద్భుతంగా ఆడిన బంగ్లాదేశ్‌కు ఈ గెలుపు ఘనత దక్కాలి. ఈ సిరీస్‌లో బ్యాటింగ్ విభాగంపై పాకిస్థాన్ జట్టు విఫలమైన తీరు చాలా చెడ్డ సంకేతం" అని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో గొడవల కారణంగా ఆటగాళ్లు ఆత్మవిశ్వాసం కోల్పోయారని మియాందాద్ అభిప్రాయపడ్డారు. తాను కేవలం ఆటగాళ్లను మాత్రమే నిందించబోనని, ఎందుకంటే గత ఒకటిన్నరేళ్లుగా పీబీసీలో గొడవలు జరుగుతున్నాయని అన్నారు. కెప్టెన్సీ, మేనేజ్‌మెంట్ మార్పులు జట్టును ప్రభావితం చేశాయని ఆయన అన్నారు. కాగా రావల్పిండి వేదికగా జరిగిన రెండవ టెస్టులో పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక తొలి టెస్టులో బంగ్లాదేశ్ చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసినప్పటికీ ఆ జట్టుకు అనూహ్య ఓటమి ఎదురైంది. ఇక స్వదేశంలో సైతం ఇంత దారుణంగా ఓడిపోతున్న పరిస్థితిపై మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ కూడా స్పందించారు. స్వదేశంలో టెస్ట్ ఫార్మాట్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా మూడు సిరీస్‌లు ఓడిపోవడం ఆందోళన కలిగిస్తోందని, ఇదొక చెత్త రికార్డు అని ఆయన వ్యాఖ్యానించారు. "గతంలో అత్యుత్తమ జట్లను సైతం ఓడించడానికి స్వదేశంలో జరిగే సిరీస్‌లను చక్కటి అవకాశాలుగా పరిగణించేవారు. అయితే ఇలా జరగాలంటే బ్యాట్స్‌మెన్స్ పరుగులు రాబట్టాలి" అని విమర్శించాడు. ఇక మరో మాజీ దిగ్గజం యూనిస్ ఖాన్ స్పందిస్తూ.. ఒక జట్టు పరాజయాల పరంపరలోకి ప్రవేశించినప్పుడు తిరిగి కోలుకోవడం కష్టమవుతుందని విమర్శించాడు. "మా బ్యాటర్లు గతంలో పరుగులు సాధించేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ఆటగాళ్లకు మానసికంగా దృఢసంకల్పం అవసరమని నేను భావిస్తున్నాను" అని అన్నాడు.

### పారాలింపిక్స్‌లో ఆర్చరీలో బంగారు పతకం..

## చరిత్ర సృష్టించిన హర్విందర్



2024:ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత పారా అథ్లెట్లు అద్భుతమైన ఆటతీరును కొనసాగిస్తున్నారు. ఇప్పుడు 7వ రోజు భారత్ బ్యాగ్‌లో 2 పతకాలు వచ్చాయి. ఇందులో హర్విందర్ సింగ్ ఆర్చరీలో బంగారు పతకాన్ని గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. పురుషుల వ్యక్తిగత రికర్వ్ గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో పోలాండ్‌కు చెందిన పారా అథ్లెట్ లుకాస్జ్ సిజెక్‌ను వరుసగా మూడు సెట్లలో ఓడించి పతకాన్ని గెలుచుకోవడంలో హర్విందర్ విజయం సాధించాడు. పారిస్ ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో ఆర్చరీలో భారత్‌కు ఇదే తొలి పతకం. గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో హర్విందర్ సింగ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఇందులో అతను మొదటి సెట్‌ను 28-24 స్కోరుతో గెలుచుకున్నాడు. 2 ముఖ్యమైన పాయింట్లను పొందాడు. దీని తర్వాత, రెండవ సెట్‌లో, హర్విందర్ మళ్లీ 28 పరుగులు చేశాడు. పోలిష్ పారా అథ్లెట్ 27 పరుగులు చేయగలిగాడు. దీని కారణంగా ఈ సెట్ కూడా హర్విందర్ పేరులోనే ఉండి, అతను 4-0తో ఆధిక్యంలోకి వెళ్లాడు. మూడో సెట్‌లో 29-25 తేడాతో గెలుపొందిన హర్విందర్ 2 పాయింట్లు సేకరించి 6-0తో ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంతకుముందు, సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, హర్విందర్ ఇరాన్ పారా అథ్లెట్‌పై 1-3తో పరాజయం తర్వాత అద్భుతంగా పునరాగమనం చేశాడు. 7-3తో గెలిచి స్వర్ణ పతకానికి తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు.

ఇప్పటి వరకు భారత్ 22 పతకాలు సాధించింది:

ఆర్చరీలో హర్విందర్ సింగ్ బంగారు పతకాన్ని గెలుచుకోవడంతో, పారిస్ పారాలింపిక్స్ 2024లో భారత్‌కు 22 పతకాలు కూడా ఉన్నాయి. పారాలింపిక్స్ చరిత్రలో ఇప్పటివరకు భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. ఇప్పటి వరకు భారత్ 4 స్వర్ణాలు, 8 రజతాలు, 10 కాంస్యాలు సాధించగా, ఇది మరింత పెరగడం ఖాయం. ఇప్పటి వరకు ఆర్చరీతో పాటు పారాలింపిక్స్‌లో షూటింగ్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్‌లలో భారత్ బంగారు పతకాలు సాధించింది.

## తెలంగాణలో నేటి నుంచి 4 రోజులు అతి భారీ వర్షాలు..

కొన్ని రోజులుగా తడిసి ముద్దవుతోన్న తెలంగాణకు బిగ్ అలర్ట్.. గురువారం నుంచి 4 రోజులు భారీ వర్షాలు కురవనున్నాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గురువారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో రుతుపవనాలు ఉద్ధృతంగా వీస్తున్నాయి. ఉత్తరాంధ్ర దగ్గర బంగాళాఖాతం తీర ప్రాంతంపై 7.6 కి.మీ ఎత్తు వరకూ గాలులతో ఉపరితల ఆవర్తనం ఉంది. దీని ప్రభావంతో నేడు బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడే ఛాన్స్ ఉందని ఐఎండీ ప్రకటించింది. మరో వైపు రుతు పవనాల గాలులు జైసల్మేర్ నుంచి మధ్యప్రదేశ్, రామగుండం, కళింగపట్నం మీదుగా బంగాళాఖాతం వరకూ వ్యాపించి ఉన్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నాలుగు రోజుల పాటు భారీగా వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలను వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశం ఉంది.

# పారాలింపిక్స్‌లో తెలంగాణ అమ్మాయికి పతకం

### -400 మీటర్ల రేసులో కాంస్యం సొంతం

### -బ్యాడ్మింటన్‌లో కొనసాగిన పతక జోరు




ప్రతిష్ఠాత్మక పారిస్ పారాలింపిక్స్‌లో భారత యువ అథ్లెట్ జివాంజీ దీప్తి తళుక్కున మెరిసింది. మహిళల 400మీటర్ల టీ20 రేసులో కాంస్య పతకంతో సత్తాచాటింది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన రేసులో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ తెలంగాణ అమ్మాయి అరంగేట్రం పారాలింపిక్స్‌లో తొలి పతకాన్ని ముద్దాడి ఔరా అనిపించింది. ప్రతిభకు వైకల్యం అడ్డురాదని నిరూపిస్తూ పరుగులో తనకు తానే సాటి అని నిరూపించుకుంది. కచ్చితంగా పతకం గెలుస్తుందన్న అంచనాలను నిజం చేస్తూ పోటీకి దిగిన ఈ వరంగల్ ముద్దుబిడ్డ భారత ఖ్యాతిని ఇనుమడింపజేసింది. ప్రపంచ రికార్డు పారా అథ్లెట్‌గా పారాలింపిక్స్‌లో బరిలోకి దిగిన దీప్తి మూడో స్థానంతో పోటీని ముగించింది. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో లెక్కకు మిక్కిలి పతకాలు కొల్లగొట్టిన దీప్తి..భారత భవిష్యత్ ఆశాకిరణంగా కనిపిస్తున్నది. రెండు పదుల వయసులోనే కోట్లాది మంది ఆశలకు ప్రతిరూపంగా నిలిచింది. సామాన్య వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చిన దీప్తి కష్టాలకు ఎదురొడ్డుతూ, అవమానాలు భరిస్తూ ఈ స్థాయికి చేరిన వైనం ఎంతో మందికి ప్రేరణ. బ్యాడ్మింటన్‌లో పతక జోరు కొనసాగిస్తూ నిత్యశ్రీ కాంస్యాన్ని తాలో వేసుకుంది. పారిస్: పారాలింపిక్స్‌లో తెలంగాణ అమ్మాయి దీప్తి జివాంజీ కంచు మోత మోగించింది. మహిళల 400 మీటర్ల పరుగు పందెం(టీ20)లో దీప్తి.. 55.82 సెకన్లలో పరుగును పూర్తిచేసి మూడో స్థానాన్ని దక్కించుకుని కాంస్యంతో సత్తా చాటింది. అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం నెగ్గిన ఉక్రెయిన్ అథ్లెట్ షులియర్ యులియ (55.16), రజతం గెలిచిన టర్కీ అమ్మాయి ఒండర్ ఐసెల్ (55.23)కు దీప్తి మధ్య తేడా మిల్లీ సెకన్లే. సోమవారం జరిగిన హీట్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన దీప్తి.. తుది పోరులో తృటిలో బంగారు పతకాన్ని చేజార్చుకున్నా పోడియంపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించింది. రేసు మధ్య వరకూ రెండో స్థానంలో ఉన్న దీప్తి లక్ష్యానికి కొద్దిదూరంలో ఉండగా నెమ్మదించడాన్ని టర్కీ అమ్మాయి సద్వినియోగం చేసుకుంది. ఇక బ్యాడ్మింటన్‌లో మరో షట్లర్ సుమతి శివన్ నిత్య శ్రీ (ఎస్‌హెచ్6) కాంస్య పోరులో గెలిచి భారత్‌కు మరో పతకాన్ని అందించింది.



### అవనికి ఐదో స్థానం

పారాలింపిక్స్‌లో భారత్‌కు పతకాల ఖాతా తెరిచిన యువ షూటర్ అవని లేఖరా మరో పతకాన్ని దక్కించుకునే అవకాశాన్ని తృటిలో కోల్పోయింది. మంగళవారం ముగిసిన 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ ఎస్‌హెచ్1లో ఆమె ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 1159 పాయింట్లు స్కోరు చేసి ఫైనల్స్‌కు అర్హత సాధించి అవని.. కీలక పోరులో మాత్రం తడబడింది. ఫైనల్స్‌లో ఆమె 420.6 పాయింట్లు సాధించింది. 456.5 పాయింట్లతో జర్మనీ షూటర్ హిల్‌ట్రాప్ నటాస్చా స్వర్ణం గెలుచుకోగా వెరోనికా (స్లోవేకియా), జంగ్ (చైనా) రజత, కాంస్యాలు నెగ్గారు. పారా బ్యాడ్మింటన్‌లో భారత్ పతకాల జోరు కొనసాగుతోంది. సోమవారం ఓ స్వర్ణం, రెండు రజతాలు, మరో కాంస్యంతో దుమ్మురేపిన పారా షట్లర్లు దుమ్మురేపగా సుమతి సైతం అదే బాటలో నడిచింది. మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 కాంస్య పోరులో సుమతి.. 21-14, 21-6తో మార్లినా రినా (ఇండోనేషియా)ను చిత్తు చేసి ఈ క్రీడలో భారత్‌కు మరో పతకాన్ని చేర్చింది. ఆట ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సుమతికి ప్రత్యర్థి నుంచి మొదటి గేమ్‌లో కాస్త ప్రతిఘటన ఎదురైనా రెండో గేమ్‌లో మాత్రం ఆ ఎ ా ం రెచ్చిపోయింది. 13 నిమిషాల్లోనే తొలి గేమ్‌ను ముగించిన సుమతి.. రెండో గేమ్‌ను 10 నిమిషాల్లోనే పూర్తిచేసి కాంస్యాన్ని ముద్దాడింది. హొసూర్‌కు చెందిన 19 ఏండ్ల నిత్య.. 2016 దాకా క్రికెట్‌పై మక్కువ పెంచుకున్నా ఆ ఏడాదిలో జరిగిన పారాలింపిక్స్ తర్వాత తన దృష్టిని బ్యాడ్మింటన్‌పై నిలిపింది.



# మన బిడ్డ మెరిసె

నమస్తే తెలంగాణ క్రీడావిభాగం : తెలంగాణ యువ అథ్లెట్ దీప్తి జివాంజీ అంతర్జాతీయ వేదికపై మరోమారు అదరగొట్టింది. పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని కొల్లగొట్టింది. మంగళవారం జరిగిన మహిళల 400మీటర్ల టీ20 రేసులో దీప్తి మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. పారాలింపిక్స్‌లో పోటీకి దిగింది తొలిసారే అయినా..ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగిన దీప్తి అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. ఏడో లేన్‌లో పరుగు మొదలుపెట్టిన ఈ వరంగల్ అమ్మాయి..మూడో స్థానంతో రేసును ముగించింది. విశ్వక్రీడా వేదికపై జాతీయ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడించింది. అయితే దీప్తి ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎంతో శ్రమ, కృషి దాగుంది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో సామాన్య రైతు కూలీ కుటుంబంలో పుట్టిన దీప్తి..అథ్లెటిక్స్ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకమని చెప్పాలి. చిన్నతనంలో తలకు బలమైన గాయం ఆమె విధిరాతని మార్చింది. పొలం గట్లపై జింకను తలపిస్తూ దీప్తి పరిగెత్తే తీరు అందరినీ ఆశ్చర్యపరిచేది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలు ఆమె కెరీర్‌కు ప్రాణం పోశాయి. ప్రత్యర్థులను అవలీలగా దాటేస్తూ లక్ష్యాన్ని చేరుకున్న వైనాన్ని గుర్తించిన ఉపాధ్యాయులు..ఈ విషయాన్ని ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేశ్ దృష్టికి తీసుకొచ్చారు. ఉన్నఫళంగా కల్లెడ నుంచి హైదరాబాద్‌కు మారిన దీప్తి కెరీర్‌కు రమేశ్ మెరుగులు అద్దారు. తన పరుగుకు ప్రతిభను జోడిస్తూ ఒక్కో మెట్టు ఎదిగిన దీప్తి..తొలుత సాధారణ అథ్లెట్లతో కలిసి పోటీపడింది. అయితే దీప్తికి ఉన్న మేధోపరమైన సమస్యను గుర్తించిన రమేశ్..పారాఅథ్లెటిక్స్ వైపు ఆమెను అడుగులు వేయించారు. 2019 ఏషియన్ యూత్ చాంపియన్‌షిప్‌లో ప్రాతినిధ్యం ద్వారా పారా అథ్లెట్‌గా కెరీర్ మొదలుపెట్టింది. అప్పటి నుంచి ఆమె మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. 2022 ఆసియా పారా గేమ్స్‌లో రికార్డు స్వర్ణం సొంతం చేసుకుంది. అదే జోరు కొనసాగిస్తూ ఈ ఏడాది జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 55.07 టైమింగ్‌తో కొత్త రికార్డు నెలకొల్పింది. పారాలింపిక్స్‌లో కాంస్యంతో దీప్తి పేరు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మారుమోగుతున్నది.



### 400 మీ. రేసులో తెలుగు అథ్లెట్‌కు కాంస్యం

### షట్లర్ నిత్యశ్రీ కంచు మోత

# దీప్తి.. పతక స్ఫూర్తి




పారిస్: పారాలింపిక్స్‌లో భారత అథ్లెట్లు మరో రెండు పతకాలతో మెరిశారు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజితో పాటు 19 ఏళ్ల షట్లర్ నిత్యశ్రీ సివాన్ కాంస్య పతకాలు సాధించారు. ఓవరాల్‌గా భారత్ మూడు స్వర్ణాలు, ఐదు రజతాలు, ఎనిమిది కాంస్యాలతో 16 పతకాలతో కొనసాగుతోంది. అలాగే పట్టికలో 18వ స్థానంలో ఉంది. ఇక మంగళవారం జరిగిన మహిళల షాట్‌పుట్ ఎఫ్34 ఫైనల్లో భాగ్యశ్రీ జాదవ్ 7.28మీ. దూరం విసిరి ఐదో స్థానంలో నిలిచింది. స్వర్ణంపై ఆశలు రేపినా..: మహిళల 400మీ. టీ20 విభాగంలో 20 ఏళ్ల తెలుగు అథ్లెట్ దీప్తి జీవాంజి గతంలో వరల్డ్ రికార్డు (55.07సె) సాధించింది. అందుకే పారాగేమ్స్‌లోనూ స్వర్ణం అందుకుంటుందనే భారీ అంచనాలు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టుగానే హీట్స్‌లో దీప్తి 55.45 సె.లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే ఆశించిన పతకం రాకపోయినా.. 55.82 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్యంతో మురిపించింది. మంగళవారం రాత్రి జరిగిన ఈ పోటీల్లో దీప్తి ఏడో లైన్ నుంచి రేసు ఆరంభించింది. ఆరంభం నెమ్మదిగానే సాగినా మధ్యలో వేగం పుంజుకుని రేసుగుర్రంలా దూసుకెళ్లింది. కానీ కొద్ది మీటర్లలో ఫినిషింగ్ లైన్ వస్తుందనగా అలసటగా కనిపించిన దీప్తి వేగం తగ్గింది. అయితేనేం.. డిఫెండింగ్ చాంపియన్ బ్రియానా క్లార్క్ (యూఎస్ఏ)ను వెనక్కినెడుతూ మూడో స్థానంతో ముగించింది. యులియా షులియర్ (ఉక్రెయిన్, 55.16సె)కు స్వర్ణం, ఏసెల్ ఒన్‌డర్ (తుర్కియే, 55.23సె) రజతం సాధించారు. ఇదిలావుండగా ట్రాక్ రన్నింగ్ ఈవెంట్‌లో భారత్‌కు గతంలో ఒక్క పతకం కూడా రాకపోయినా.. పారిస్ గేమ్స్‌లో మాత్రం ఏకంగా మూడు పతకాలు దక్కడం విశేషం. ప్రీతీ పాల్ రెండు కాంస్యాలు సాధించిన విషయం తెలిసిందే. తొలిసారే పతకం సాధించి..: బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో 19 ఏళ్ల నిత్యశ్రీ సివాన్ కాంస్య పతకం సాధించింది. ఈసారే కొత్తగా ప్రవేశపెట్టిన ఈ ఈవెంట్‌లో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగిన తను 21-14, 21-6 తేడాతో రినా మర్లినా (ఇండోనేసియా)ను చిత్తు చేసింది. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ మ్యాచ్‌ను వరల్డ్ నెంబర్‌వన్ నిత్యశ్రీ కేవలం 23 నిమిషాల్లోనే ముగించింది. అంతకుముందు సెమీస్‌లో చైనా షట్లర్ లిన్ షుంగ్‌బో చేతిలో ఓడిన నిత్య ఈ కాంస్య పతక పోరుకు సిద్ధమైంది. మరోవైపు బ్యాడ్మింటన్‌లో భారత్‌కు లభించిన ఐదో పతకమిది. ఇప్పటికే నితేశ్‌కు స్వర్ణం, సుహాస్, తులసీమతిలకు రజతం, మనీషకు కాంస్యం దక్కాయి. అయితే టోక్యో పారాగేమ్స్‌లో షట్లర్లకు నాలుగు పతకాలే లభించడం గమనార్హం. గురి తప్పిన అవని: మహిళల 50మీ. రైఫిల్ 3పొజిషన్ ఎస్‌హెచ్1లో స్టార్ షూటర్ అవని లేఖారాకు నిరాశే ఎదురైంది. ఫైనల్లో 420.6 పాయింట్లతో తను ఐదో స్థానంలో నిలిచింది. క్వాలిఫయింగ్‌లో అవని 1159 పాయింట్లతో ఏడో స్థానంతో ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇదే విభాగంలో పాల్గొన్న మరో షూటర్ మోనా అగర్వాల్ క్వాలిఫయింగ్‌లో 13వ స్థానంలో నిలిచి ఫైనల్లో అడుగుపెట్టలేకపోయింది. క్వార్టర్స్‌లో ఓడిన పూజ: మహిళల వ్యక్తిగత రికర్వ్ ఆర్చరీ ఓపెన్‌లో పూజ ప్రస్థానం క్వార్టర్స్‌లో ముగిసింది. చైనా ఆర్చర్ వు చున్‌యాన్ (చైనా)తో జరిగిన ఈ ఆసక్తికర పోరులో పూజ 4-6 తేడాతో ఓడింది. అంతకుముందు ప్రీక్వార్టర్స్‌లో పూజ 6-0తో యగ్మూర్ సెన్‌గుల్ (తుర్కియే)ను ఓడించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది.

అవమానాలు దిగమింగి..

పిచ్చిది.. కోతిలా ఉంది. ఇలాంటి అమ్మాయిని ఎలా పెంచుతారు.. అనాథ శరణాలయంలో వదిలేయండి.. ఇలా ఒకప్పుడు ఆ అమ్మాయికి ఎదురైన అవమానాలు ఎన్నో! కానీ, ఇప్పుడా అమ్మాయే ఎంతో స్పెషల్. చిన్ననాటి నుంచి అవహేళనలు.. ఛీత్కారాలు ఎదురైనా తన పరుగుతో వాటిని నెట్టి పారాలింపిక్ చాంపియన్‌గా నిలిచింది జీవాంజి దీప్తి. తనను అవమానించిన చోటే ప్రశంసలు అందుకుంటూ ఇవాళ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశానికి గర్వకారణంగా నిలవడంతో.. దీప్తి తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. వరంగల్ జిల్లా, కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి మానసిక వైకల్యంతో జన్మించింది. తండ్రి యాదగిరి, తల్లి ధనలక్ష్మి వ్యవసాయ కూలీలు. పేద కుటుంబంలో పుట్టెడు కష్టాల మధ్య ఎన్నో అవమానాలను దిగమింగుకొంటూ దీప్తి పెరిగింది. అయితే, స్కూల్లో పీఈటీ వెంకటేశ్వర్లు ఆమెలోని అథ్లెట్‌ను గుర్తించాడు. దీప్తి ఎంత శ్రమించినా అలసిపోని తత్వం, పరుగుతీసే విధానం ఆకట్టుకోవడంతో తగు విధంగా శిక్షణ ఇచ్చాడు. ఈ క్రమంలో 2019లో కోచ్ నాగపురి రమేష్ దృష్టిలో పడడంతో ఆమె ఇక వెనుదిరిగి చూసుకోలేదు. హైదరాబాద్‌లో శిక్షణ తీసుకొంటున్న సమయంలో దీప్తిని గమనించిన బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్ ఐక్యూ టెస్ట్ చేయించాడు. ఆమెకు గ్రహణ శక్తి తక్కువనీ, ఏవిషయాన్నయినా వేగంగా అర్థం చేసుకోలేదని డాక్టర్లు సర్టిఫై చేశారు. దీంతో దీప్తికి టీ20 కేటగిరీలో పారా అథ్లెట్‌గా బరిలోకి దిగే అవకాశం దక్కింది. ట్రాక్‌పై దుమ్మురేపిన దీప్తి 2022 ఆసియా పారా క్రీడల్లో 400 మీ. రేస్‌లో స్వర్ణం కొల్లగొట్టింది. ఈ ఏడాది మేలో వరల్డ్ పారా చాంపియన్‌షిపలో 400 మీటర్ల రేస్‌లో ప్రపంచ రికార్డుతో విజేతగా నిలిచి ఔరా అనిపించింది. ఇప్పుడు పారాలింపిక్ పతకంతో మరో మెట్టు పైకెదిగింది.

### ఆర్చరీలో భారత్‌కు చారిత్రక స్వర్ణం

### షాట్‌పుట్‌లో సచిన్‌కు రజతం

### వహ్వా.. హర్విందర్ సింగ్! పురుషుల రికర్వ్

# హర్విందర్ గురి.. తెచ్చింది పసిడి

వ్యక్తిగత విభాగంలో ఆరంభం నుంచి ఫైనల్ వరకు..అదీ ఒకేరోజు వరుసగా జరిగిన ఐదు మ్యాచ్‌ల్లో 33 ఏళ్ల ఈ ఆర్చర్ రాణించిన తీరు అద్భుతం.. అమోఘం.. ప్రీక్వార్టర్స్, ఆపై సెమీఫైనల్లో వెనుకంజలో నిలిచినా అతడు ఒత్తిడికి లోనవలేదు..పట్టు వీడలేదు..ప్రశాంత చిత్తంతో బాణాలు వేసి ఫైనల్‌కు దూసుకొచ్చాడు..అదే ఊపులో తుది పోరును ఏకపక్షం చేసి విజేతగా నిలిచాడు..తద్వారా పారాలింపిక్స్‌లో పసిడి పతకం సాధించిన భారత తొలి ఆర్చర్‌గా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 విభాగంలో వరల్డ్ చాంపియన్ సచిన్ సర్జేరావ్ ఖిలారి రజత పతకం కొల్లగొట్టాడు. దాంతో ఏడో రోజు పోటీలను భారత్ స్వర్ణ, రజత పతకాలతో ముగించింది. పారిస్: పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల జోరు కొనసాగుతోంది. అథ్లెటిక్స్, ఆర్చరీలో బుధవారం రెండు పతకాలు మన ఖాతాలో చేరాయి. ఆర్చరీ పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగం ఫైనల్లో హర్విందర్ సింగ్ అదరగొట్టాడు. ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో హర్విందర్ 6-0తో లుకాస్ సిజెక్ (పోలెండ్)ను చిత్తు చేసి చాంపియన్‌గా నిలిచాడు. పారాలింపిక్స్‌లో హర్విందర్‌కిది వరుసగా రెండో పతకం కావడం విశేషం. టోక్యో క్రీడల్లో హర్విందర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. లుకాస్ రజతానికే పరిమితం కాగా, ఇరాన్ ఆర్చర్ రెజా కాంస్య పతకం నెగ్గాడు. అంతకుముందు సెమీఫైనల్లో 7-3తో మహ్మద్ రెజా(ఇరాన్)ను హర్విందర్ చిత్తు చేశాడు. క్వార్టర్‌ఫైనల్లో వరల్డ్ నెం. 9 హెక్టార్ జూలియో రమిరేజ్ (కొలంబియా)కు 6-2తో హర్విందర్ షాకిచ్చాడు. ఫైనల్లో సిమ్రాన్: మహిళల 100 మీటర్ల టీ12లో సిమ్రాన్ శర్మ (12.17సె.) సీజన్ అత్యుత్తమ సమయంతో రేస్‌ను పూర్తి చేయడంతోపాటు తన హీట్‌లో అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. మహిళల షాట్‌పుట్ ఎఫ్46 ఫైనల్లో భారత్‌కు చెందిన అమిషా రావత్ (9.25మీ.) 14వ స్థానంలో నిలిచింది. పురుషుల పవర్ లిఫ్టింగ్ 49 కి. ఫైనల్లో ఎనిమిదో స్థానంలో, మహిళల 45 కిలోల్లో సకినా ఖటూన్ ఏడో స్థానంతో నిరాశపరిచారు. ప్చ్..అర్షద్: ఏపీ సైక్లిస్ట్ అర్షద్ షేక్ టైమ్ ట్రయల్ విభాగంలోనూ విఫలమయ్యాడు. పురుషుల సీ2 టైమ్ ట్రయల్ రేస్‌లో 25 నిమిషాల 20.11 సెకన్లలో గమ్యం చేరిన అర్షద్ 11వ, ఆఖరి స్థానంలో నిలిచాడు. పురుషుల 1000 మీటర్ల టైమ్ ట్రయల్ సీ1-3 క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో అర్షద్ ఆఖరి, 17వ స్థానం సాధించిన విషయం విదితమే.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com